**జగిత్యాల జిల్లాలో వింత ఘటన**

జగిత్యాల జిల్లాలో ఓ వింత ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. సినిమాల్లో చూపించినట్టు పాములు పగబడతాయనే నమ్మకాన్ని నిజం చేసేలాంటి ఈ ఉదంతం గొల్లపల్లి మండలం, బొంకూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఓ యువకుడిని నెల రోజుల వ్యవధిలో ఒక పాము ఏకంగా ఏడుసార్లు కాటు వేయడం గ్రామస్థులను ఆశ్చర్యానికి, భయానికి గురిచేస్తోంది.

# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక








సూర్యాపేట | గురువారం | 06-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:275 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఆరు గ్యారంటీల అమలుపై
# చర్చకు రావాలి

- కాళేశ్వరం విచారణ తమ ఎన్నికల హామీ కాదని వ్యాఖ్య
- తమపై అనవసర ఆరోపణలు మానుకోవాలని రేవంత్‌కు హితవు
- కేసీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేయాలంటూ గతంలో సవాల్ విసిరిన సీఎం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో ముదిరిన మాటల యుద్ధం

**హైదరాబాద్.నవంబర్5.(నిజం చెప్తుతాం)**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు అరెస్టుల సంగతి పక్కనపెట్టి, ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తమపై అనవసర ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు, 420 హామీలపై చర్చకు సిద్ధమా?

## సీఎం అంటే కటింగ్ మినిస్టర్ కాదు..
# చీఫ్ మినిస్టర్

- 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' విడుదల చేసిన కేటీఆర్... రేవంత్ రెడ్డికి సవాల్
- కేసీఆర్ నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే ఈరోజు కూర్చుంటున్నారన్న కేటీఆర్
- హైదరాబాద్ నగరాన్ని కేసీఆర్ అత్యంత భద్రత కలిగిన నగరంగా తయారు చేశారన్న కేటీఆర్
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ పెరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



**హైదరాబాద్.నవంబర్5.(నిజం చెప్తుతాం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పట్టపగలు నేరాలు జరుగుతున్నాయని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకులు పెట్టి బెదిరించే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన అన్నారు. నగరంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక నివేదికను విడుదల చేశారు. 'జూబ్లీహిల్స్ ప్రగతి నివేదిక' పేరుతో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో నగరంలో ఒక్క ఫ్లైఓవర్ అయినా నిర్మించారా అని ఆయన ప్రశ్నించారు.కేసీఆర్ నాయకత్వంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే రేవంత్ రెడ్డి ఈరోజు కూర్చుని మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్ నగరాన్ని అత్యంత భద్రత కలిగిన నగరంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని అన్నారు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో క్రైమ్ రేటు 41 శాతం, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 60 శాతం పెరిగిందని ఆయన ఆరోపించారు.ముంబై పోలీసులు వచ్చి చర్లపల్లిలో రూ. 12 వేల కోట్ల డ్రగ్స్ పట్టుకున్నారంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఎవరు చెత్త నగరంగా మార్చారో చర్చకు రావాలని సవాల్ విసిరారు.



## సాక్షికి హైకోర్టులో
# ఎదురుదెబ్బ

- ప్రివిలేజ్ కమిటీ నోటీసులను సవాల్ చేసిన సాక్షి
- ఎడిటర్, రిపోర్టర్ పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు
- ఎమ్మెల్యేల శిక్షణపై కథనం రాసినందుకు నోటీసులు

**అమరావతి,నవంబర్5.(నిజం చెప్తుతాం)**

తమకు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ జారీ చేసిన షోకాజ్ నోటీసులను సవాల్ చేస్తూ 'సాక్షి' దినపత్రిక ఎడిటర్, చీఫ్ రిపోర్టర్ దాఖలు చేసిన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. పిటిషనర్లు ఉపరిపక్వ దశలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించారని పేర్కొంటూ మంగళవారం ఈ మేరకు తీర్పు వెలువరించింది.


## కశ్మీర్ లో కొనసాగుతున్న
# 'ఆపరేషన్ ఛత్రు'

- కిష్తివాడ్ లో కొనసాగుతున్న భీకర కాల్పులు
- తెల్లవారుజామున భద్రతాబలగాల సెర్చ్ ఆపరేషన్
- కశ్మీర్ పోలీసులతో కలిసి ఆపరేషన్ చేపట్టిన సైన్యం

**న్యూఢిల్లీ,నవంబర్5.(నిజం చెప్తుతాం)**



జమ్మూకశ్మీర్ లోని కిష్తివాడ్ లోని ఛత్రు ప్రాంతంలో ఉగ్రవాదులకు, భద్రతాబలగాలకు మధ్య భీకర కాల్పులు కొనసాగుతున్నాయి. ఉగ్రవాదుల హైడవుట్ పై నిఘా వర్గాల సమాచారం మేరకు సైనిక బలగాలు ఈ రోజు ఉదయం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ముగ్గురు ఉగ్రవాదులు నెలల తరబడి తిష్ట వేసిన ఇంటిని చుట్టుముట్టాయి. 'ఆపరేషన్ ఛత్రు' పేరుతో కశ్మీర్ పోలీసులతో కలిసి సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టింది.



## అమెరికాలో ఘోర విమాన
# ప్రమాదం

- టేకాఫ్‌లోనే కుప్పకూలిన ఫ్లైట్, ముగ్గురి మృతి
- ఈ ఘటనలో 11 మందికి తీవ్ర గాయాలు
- హెూనులులు వెళ్తుండగా జరిగిన ప్రమాదం

అమెరికాలో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. లూయిస్‌విల్లే నగరంలో టేకాఫ్ తీసుకుంటున్న సమయంలో ఓ కార్గో విమానం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# భవిష్యత్‌పైనే నా దృష్టి

- విజన్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న చంద్రబాబు
- భవిష్యత్ తరాల కోసమే మా ప్రణాళికలన్న ఏపీ సీఎం



**అమరావతి,నవంబర్5.(నిజం చెప్తుతాం)**

మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా దూరదృష్టితో ప్రణాళికలు రచించడం, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి టెక్నాలజీని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగించుకోవడమే సుపరిపాలన లక్ష్యం. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, అభివృద్ధి చెందిన ప్రపంచాన్ని అందించడమే మా కర్తవ్యం" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. లండన్‌లోని ప్రతిష్ఠాత్మక 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' (ఐఓడీ) పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన, తన ప్రభుత్వ విజన్‌ను, భవిష్యత్ కార్యాచరణను ఆవిష్కరించారు.




## పోస్టల్ డిపార్ట్ మెంట్ నుంచి
# కొత్త యాప్

- ఇక పోస్టాఫీస్ సేవలు అన్నీ స్మార్ట్ ఫోన్‌లోనే అందుబాటులోకి
- స్పీడ్‌పోస్ట్, పార్శిల్ బుకింగ్ కోసం లైన్లలో నిలబడే అవసరం లేదు
- రియల్ టైమ్‌లో పార్శిల్, మనీ ఆర్డర్ ట్రాక్ చేసుకునే సౌకర్యం

**న్యూఢిల్లీ,నవంబర్5.(నిజం చెప్తుతాం)**

మారుతున్న కాలానికి అనుగుణంగా భారత తపాల శాఖ (పోస్టల్ డిపార్ట్‌మెంట్) తన సేవలను ఆధునికీకరిస్తూ ప్రజలకు మరింత చేరువవుతోంది. ఒకప్పుడు కేవలం ఉత్తరాల బట్వాడాకే పరిమితమైన పోస్టాఫీసులు, ఇప్పుడు బ్యాంకింగ్‌తో పాటు అనేక రకాల సేవలను అందిస్తున్నాయి.

## పోలవరం-బనకచర్ల అనుసంధానంపై
# సుప్రీంకు తెలంగాణ



- కర్ణాటక చేపడుతున్న ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకోవాలని నిర్ణయం
- ఆల్మట్టిపై సుప్రీంకోర్టులో మరో ఐఏ దాఖలుకు సిద్ధం
- అభ్యంతరాలను పట్టించుకోకుండా ఏపీ డీపీఆర్ టెండర్లు

**హైదరాబాద్.నవంబర్5.(నిజం చెప్తుతాం)**

పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక చేపడుతున్న రెండు కీలక ప్రాజెక్టులపై న్యాయపోరాటానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఏపీ తలపెట్టిన పోలవరం-బనకచర్ల అనుసంధానంతో పాటు, కర్ణాటక చేపడుతున్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును అడ్డుకునేందుకు సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఈ రెండు అంశాలపై వేర్వేరుగా న్యాయపరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఇంటర్‌లొక్యూటరీ అప్లికేషన్ (ఐఏ) దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. కేసు పరిష్కారం కాకుండానే కర్ణాటక ముందుకు వెళ్తుండటాన్ని సవాలు చేస్తూ కొత్తగా ఐఏ దాఖలు చేయాలని తెలంగాణ భావిస్తోంది.



## మీర్జాపూర్‌లో ఘోర
# రైలు ప్రమాదం

**ఆరుగురు మహిళలు మృతి**

మీర్జాపూర్: ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో బుధవారం రైల్వే ట్రాక్ దాటుతుండగా ఎదురుగా వస్తున్న రైలు ఢీకొనడంతో కనీసం నలుగురు మరణించారు. బాధితులు వేరే రైలు నుంచి దిగిన తర్వాత ఈ సంఘటన జరిగింది. రైల్వే అధికారుల ప్రకారం, బాధితులు చునార్ జంక్షన్ వద్ద ప్లాట్‌ఫారమ్ ఎదురుగా ఉన్న చోపాన్-ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ నుండి దిగిపోయారు. వారు పట్టాలు దాటడానికి ప్రయత్నించగా, ఎదురుగా వస్తున్న హౌరా-కల్కా నేతాజీ ఎక్స్‌ప్రెస్ రైలు వారిని ఢీకొట్టింది.


## మహిళల ప్రపంచకప్ గెలుపు
# చారిత్రాత్మకం

- మహిళల వన్డే ప్రపంచకప్ 2025 గెలుచుకున్న భారత జట్టు
- ఈ విజయంతో ఇతర దేశాల ఆధిపత్యం ముగిసిందన్న సునీల్ గవాస్కర్

**న్యూఢిల్లీ,నవంబర్5.(నిజం చెప్తుతాం)**



భారత మహిళల క్రికెట్ చరిత్రలో నవంబర్ 2 ఒక సువర్ణాధ్యాయం. ముంబై వేదికగా జరిగిన ఫైనల్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ప్రపంచకప్‌ను ముద్దాడి కోట్లాది మంది అభిమానుల కలలను నెరవేర్చింది. ఈ అద్భుత విజయం దేశంలో మహిళా క్రికెట్‌కు మునుపెన్నడూ లేని విధంగా ఊతమిస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చారిత్రక ఘట్టంపై స్పందించిన భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్.



# ఏపీకి వర్ష సూచన

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- నేడు కోస్తా, రాయలసీమలోని 9 జిల్లాల్లో మోస్తరు వర్షాలు
- ఎల్లుండి నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో వానలు కురిసే అవకాశం

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాగల రెండు రోజులపాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ వెల్లడించింది. ఏపీ తీరానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఈ ఆవర్తనం కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# మౌనంగా ఉండొద్దు..ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం

**- మహిళ రక్షణ కై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధం:పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



రామగుండం నవంబర్ 5,( నిజం న్యూస్)మహిళలు,యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించ వచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో,స్కూల్స్, కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై,డయాల్ 100,టి-సేఫ్ యాప్ మహిళ భద్రత,రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు.టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్,క్యూ ఆర్ కోడ్, వాట్సప్ ద్వారా..కూడా స్వీకరిస్తారని తెలిపారు.మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు,సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్,షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉ పయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన,మాట్లాడిన విద్యార్థినిలు,మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి,వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.

అక్టోబర్ -2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ కార్యకలాపాల వివరాలు:

షీ టీమ్ కు అందిన మొత్తం ఫిర్యాదులు 69

వీటిలో 12 ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ రామగుండం కార్యాలయాలకు (పెద్దపల్లి జిల్లా %డ% మంచిర్యాల జిల్లా) అందాయి.

57 కేసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుబడిన (ఫిర్యాదులు 12,రెడ్ హ్యాండెడ్ 57)

ఈ 12 ఫిర్యాదులలో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినవి,04

చిన్న కేసులు (పెట్టి కేసెస్) 03

కౌన్సిలింగ్ ఇచ్చినవి 01

కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించి విడిచిపెట్టినవి 02, సంబంధిత పోలీస్ స్టేషన్కి పంపినవి 01,విచారణలో ఉన్నవి 01

షీ టీమ్స్ పెద్దపల్లి %డ% మంచిర్యాల జోన్ లలో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు,షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి,మొత్తం 60 మంది నిందితులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని, వారిపై పెట్టి కేసులు నమోదు చేసి,కౌన్సిలింగ్ ఇవ్వడం,తల్లిదండ్రుల సమక్షంలో..హెచ్చరించడం జరిగింది.

ఈ 57 రెడ్ హ్యాండెడ్ కేసుల్లో..

పెట్టి కేసులు 06

కౌన్సిలింగ్ 08

హెచ్చరించి పంపించిన వారు 43

అక్టోబర్ -నెలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు

పెద్దపల్లి జోన్ 28

మంచిర్యాల జోన్ 25

మొత్తం 53

అక్టోబర్ -నెలలో సందర్శించిన హాట్ స్పాట్ ప్రాంతాలు

పెద్దపల్లి జోన్ 117

మంచిర్యాల జోన్ 126

మొత్తం 243.

# కార్తీక పౌర్ణమి: 365 వత్తుల దీపంతో ఏడాది పుణ్యం!





**- పవిత్ర కార్తీక మాసం సందర్భంగా..శివ క్షేత్రాలలో పోటెత్తిన భక్తజనం**

రామగుండం నవంబర్ 5, (నిజం న్యూస్)గోదావరిఖని లోని శివ క్షేత్రాలలో పోటెత్తిన భక్తజనం.గోదావరి స్నానాలు చేసి,ఉదయాన్నే శివ క్షేత్రాలకు చేరుకుంటున్న భక్తజనం.భక్తితో శివారాధన చేస్తూ..తమ కోరికలను తీరాలని భక్తులు కోటి దండాలు పెడుతున్న భక్తజనం.కార్తీక పౌర్ణమి:365 వత్తుల దీపంతో ఏడాది పుణ్యం!కార్తీక మాసంలో 365 వత్తుల దీపం వెలిగించడం వల్ల ఏడాది పొడవునా దీపారాధన చేసినంత పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు.ఈ దీపాన్ని 'సంవత్సర దీపం' అని కూడా అంటారు.ఇది జ్ఞానానికి,లక్ష్మీ కటాక్షానికి,పాప నివారణకు,మోక్ష ప్రాప్తికి దోహదపడుతుందని విశ్వసిస్తారు.ఉద్యోగ, వ్యాపార రీత్యా ప్రతిరోజూ..దీపం వెలిగించలేని వారికి, ఇది అనుకూలమైనది.పౌర్ణమి నాడు శివకేశవుల నామాలను జపిస్తూ,ఆవు నెయ్యి, నువ్వుల నూనెతో ఈ దీపాన్ని వెలిగిస్తారు.

# ఉద్యమ నేత,గిరిజన కిరీటం, యోధుడు కామ్రేడ్ ధర్మ నాయక్



గార్ల, అక్టోబర్ 5, నిజం న్యూస్:- గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గిరిజన ముద్దుబిడ్డ పేదల పెన్నిధి, సిపిఎం సీనియర్ నాయకుడు, అమరజీవి కామ్రేడ్ గుగులోత్ ధర్మా నాయక్, రెండవ వర్ధంతి గార్ల మండలం, ముత్తి తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్, మాట్లాడుతూ.1994 నుండి గిరిజన హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడి, శ్రమజీవుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసారు. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, తండాలను సమగ్ర అభివృద్ధి కొరకు గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని, సింగరేణిలో భూములు కోల్పోయిన గిరిజనులకు నష్టపరిహారంతో పాటు సంస్థలో ఉద్యోగాలు ఇవ్వాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వందలాది కిలోమీటర్ల పాదయాత్రతో పాటు ఆందోళనలు, పోరాటాలతో అనేక విజయాలను సాధించారు. మైదాన ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కావాలంటే ఐటీడీఏలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్య పూల్ సింగ్, ధరావత్ వీరన్న,బి.నరేష్,భద్రు,డి.నరేష్,లక్ష్మి,పూరి,మంగి తదితరులు పాల్గొన్నారు.

# మూల మధుకర్ రెడ్డి మా పార్టీపై చేసిన తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం...

**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.**

బయ్యారం:నవంబర్. 05.(నిజం చెపుతాం బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూల మధుకర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మా పార్టీ పై తప్పుడు ఆరోపణలు చేయటానికి తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య బుధవారం తెలిపారు. గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బయ్యారం మండల కేంద్రంలో తనపై హత్యా ప్రయత్నం చేసిన వారిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి నిరసన రిలే నిరాహార దీక్ష చేస్తుంటే ఆయనకు సంఘీభావం తెలియజేస్తే మా పార్టీ పైన,ప్రతిపక్ష పార్టీల పైన అనేక తప్పుడు విమర్శలు చేయడం తగదని,మా పార్టీపై తప్పుడు విమర్శలు మానుకోవాలని వారు మధుకర్ రెడ్డికి సూచించారు. ముఖ్యంగా మా పార్టీ ఎర్ర భూస్వాముల పార్టీగా పేర్కొనడం దుర్మార్గమని,ఎక్కడ మా పార్టీ నాయకులు వందల ఎకరాలు కలిగి ఉన్నారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఉప్పలపాడులో కాంగ్రెస్ పార్టీ దొరలకు వ్యతిరేకంగా పోరాడి వారి ఆక్రమణలో వున్న ప్రభుత్వ భూములను ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర మా పార్టీదని అన్నారు.దొరలకు వ్యతిరేకంగా పోరాడిన మా కార్యకర్త గుగులోత్ దేవ్లాను దారుణంగా హత్య చేసిన చరిత్ర మీదేనన్నారు.ఎకరం భూమి కూడా ఆశించకుండా వేల ఎకరాల పోడు భూములను పంచిన చరిత్ర, ఆ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేసి ప్రాణాలర్పించిన ఘనమైన చరిత్ర మా పార్టీకి ఉందని అన్నారు. ఈ సమావేశంలో తుడుం వీరభద్రం,ఏపూరి వీరభద్రం,నేతకాని రాకేష్, యాకూబ్ పాష,కొదుమూరి నాగేశ్వరరావు,దొడ్డి తిరుమలేష్, ధరావత్ మంగీలాల్,వీరబోయిన ఐలయ్య,ఏనుగుల మురలళీ,కూనూరి యుగంధర్,రెడ్డిమల్ల విశ్వనాథం, పొన్నం శ్రీను,సోమారపు సుధాకర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




# 10 వ తరగతి అమ్మాయి ఆత్మహత్య యత్నం బాద్యులను శిక్షించాలి - తుడుం దెబ్బ డిమాండ్



కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 5(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి చదుకుంటున్న గిరిజన అమ్మాయి గత నెల 31 వ తారీఖున ఆత్మహత్యయత్నానికి పాల్పడిన అమ్మాయి నీ గుట్టు చప్పుడు కాకుండా అమ్మాయి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా %వీ+వీ% హాస్పటల్ వరంగల్ లో చేర్పించారు ప్రస్తుతం చావు బ్రతుకుల మధ్య చికిత్స పొందుతుంది.ప్రధాన ఉపాధ్యాయురాలు పరివేక్షణ నిర్లక్ష్యం వాళ్లనే అమ్మాయి ఆత్మ హత్యకు పాల్పడిందని వెంటనే పి వో గారు స్పందించి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి-తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది.కార్యక్రమం లో సువర్ణ పాక వెంకట రత్నం తుడుం దెబ్బ మహా-బాద్ జిల్లా అధ్యక్షులు,తుడుం దెబ్బ కొత్తగూడ %డ% గంగారాం మండలాల అధ్యక్షులు పూనేం సందీప్ , పెనక వెంకన్న,ఇర్ప రవి డిమాండ్ చేశారు

# అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



బయ్యారం:నవంబర్.05(నిజం చెపుతాం)అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నవంబర్ 6 న బయ్యారంలో జరిగే సంస్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం బయ్యారం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ఈ దేశంలో అసమానతలు పోవాలని నాక్సల్బరి శ్రీకాకుళ రైతాంగ సాయుధ పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని ఆయన అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు నిండాయి. కానీ పేద ప్రజల బ్రతుకులు ఇంకా పేదవారిగానే బ్రతుకుతున్న స్థితి ఉంది.పాలకుల విధానాల వల్ల కోటీశ్వరులకు దేశ సంపద దోచిపెడుతున్నారు.ఇలాంటి అసమానతలు పోవాలని లక్ష్యంతో 1969 విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది.నాటి నుండి నేటి వరకు ప్రజల కోసం రాజ్య హింస, మాఫియా ముఠా చేతిలో అనారోగ్యంతో అమరత్వం పొందారనీ ఆయన అన్నారు.వారి ఆశయాలను మునుముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం, నేతకాని రాకేష్,ఏపూరి వీరభద్రం,యాకూబ్ పాషా, మంగీలాల్, కొదుమూరి నాగేశ్వరరావు, యుగంధర్,ఐలయ్య,మునీందర్,శేషు, మురళి,సుధాకర్,శ్రీను,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో న"వీన్" ఖాయం

**- డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 05 (నిజం చెపుతాం)జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వెంగళరావు నగర్ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వారి ఏఐపిసి బృందంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేశారు.




# బిక్కవోలు గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

**- జై జగన్ నినాదాలతో మార్మోగిన సభావేదిక**
**- మళ్ళీ వచ్చేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే**
**- కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం**
**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి నవంబర్ 05తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని బిక్కవోలు మండలం, బిక్కవోలు గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంని మంగళవారం అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు తరలివచ్చి జై జగన్ నినాదాలతో ఆ ప్రాంతాన్ని మార్మోగించారు,కార్యాలయానికి స్థలం అందించిన దాత నందిపాటి సత్తి రెడ్డి (గుడి సత్తి రెడ్డి)కి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ దుస్సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా,ప్రజలు సంతోషంగా జీవించేవారిని,కానీ నేటి కూటమి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని,ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అందచేశామని గుర్తుచేశారు,కానీ నేటి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను మరిచి,ప్రజలను మోసం చేస్తోందనీ,జగన్ హయాంలో పేదలకు ఆరోగ్యశ్రీ రక్షణ కవచంగా ఉండేదాని,ఇప్పుడు కూటమి ప్రభుత్వం దానిని విస్మరించిందని మండిపడ్డారు,కూటమి ప్రభుత్వం మద్యం ద్వారా ఆదాయం పెంచుకునే పనిలో పడిందని,ప్రజలకు కల్తీ మద్యం అందిస్తూవారి ప్రాణాలను ప్రమాదంలో పడేస్తోందని విమర్శించారు,మా కార్యకర్తలని ఇబ్బంది పెట్టిన వారిని ఎవరినీ విడిచిపెట్టేది లేదని,మళ్ళీ వచ్చేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అప్పుడు వడ్డీతో సహా అన్నీ తిరిగిఇచ్చేస్తామని హెచ్చరించారు.రెడ్బుక్తో విర్రవీగుతున్న కూటమి నాయకులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు.ఈరోజు మా నాయకులను,కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న మీరు రేపు మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం విడిచి వెళ్లే పరిస్థితి వస్తుందని ఘాటుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జంగా వీర వెంకట సుబ్బారెడ్డి (ఏ.ఎం.సీ మాజీ చైర్మన్),సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి), సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్), బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ), మండా రాజారెడ్డి (వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి), సత్తి హరి ప్రసాద్ రెడ్డి((గ్రామ శాఖ అధ్యక్షులు), జంగా మురళీ కృష్ణారెడ్డి ((గ్రామ ఉప సర్పంచ్), పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (పి.వి)(ఎంపీటీసీ సభ్యులు),బుద్దాల కన్నారావు బ్రదర్స్, తమ్మిరెడ్డి నాగ శ్రీనివాస్ రెడ్డి (నాగు)(లక్ష్మి గణపతి ఆలయ కమిటీ మాజీ చైర్మన్)మరియువైయస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# మోడరన్ ప్రైమరీ స్కూల్ లో నవంబర్ 8న కంటి వైద్య శిబిరం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నవంబర్ 4..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం పట్టణం ముచ్చిమిల్లి రోడ్డులో గల ఎబిసి మోడరన్ స్కూల్ నందు నవంబర్ 8న(శనివారం)మోడరన్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వహణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి.వి.రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...33 సంవత్సరాలుగా కంటి వైద్యంలో విశిష్టమైన సేవలు అందిస్తూ 3,50,000 మందికి పైగా శస్త్ర చికిత్సలు నిర్వహించి మెరుగైన కంటి చూపు అందించిన కిరణ్ కంటి ఆసుపత్రి అందిస్తున్న సేవలను రామచంద్రపురం పట్టణముతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా ఉపయోగించుకోవాలని కోరారు. నవంబర్ 8న (శనివారం)ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, పాత రిపోర్టులు, ఫోన్ నెంబరు తీసుకొని రావాలని తెలిపారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని జి.వి. రావు విజ్ఞప్తి చేశారు.

# కర్ణాటకలో కారు-వ్యాన్ ఢీ..

### - నలుగురు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వాసుల మృతి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి నవంబర్ 05(నిజం చెపుతాం)కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హల్లిఖేడ్, సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు, వ్యాన్ ఢీకొన్న ఘటనలో నలుగురు నారాయణఖేడ్, మండల్ జగన్నాథ్ పూర్ గ్రామ వాసులు ప్రాణాలు కోల్పోగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.వీరంతా గణగాపూర్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి.. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని తెలుస్తోంది. ఈ అనూహ్య దుర్ఘటనతో తీవ్ర విషాదం నెలకొంది.బొలెరో వాహనం వేగంగా వస్తు కారు ను ఎదురుగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్టు చెబుతున్నారు. కారు పూర్తిగా ధ్వంసమైనట్టు తెలుస్తోంది. మృతులు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40) చెందినవారుగా గుర్తించారు. వీరంతా దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి.. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు వాపోతున్నారు.హల్లిఖేడ్ పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బిరిదర్ ప్రతాప్, ను సమీపంలోని బీదర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చనిపోయిన వారంతా కుటుంబ సభ్యులు, బంధువులే కావడంతో వారి స్వగ్రామంలో విషాదం నెలకొంది.ఈ సంఘటన తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సోదరుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు, ఆ తరువాత మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. బీదర్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిరిదర్ ప్రతాప్, ను పరామర్శించారు.

# పల్లెల రోడ్లను పట్టించుకోరా?




మాడ్గుల నవంబర్ 05(నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి నుండి నాగిళ్ళ, కొలుకులపల్లికి వెళ్ళే దారుల్లో బాటసారులు, ద్విచక్ర వాహనదారులు,పాదచారులు ఈ రోడ్డు మార్గంలో నరకయాతన అనుభవిస్తున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.ఈ పరిస్థితి ఇంకెన్నాళ్లు అనుభవించవలసి ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వాలు మారినా రోడ్లు యథా స్థితిలో ఉండడంతో, ఎన్నికల ముందు డల్లాస్, న్యూయార్క్ రోడ్ల మాదిరిగా మారుస్తామని చెప్పిన నాయకులు,తమ తమ సొంత వ్యవహారాలతోనే సరిపుచ్చుకుంటున్నారని,దేశానికి అన్నం పెట్టే రైతులు ఉండే పల్లెల పట్ల వివక్ష తగునా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పట్టణాల రోడ్లకు అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చే ప్రభుత్వాలు,పల్లె పల్లెకు అనుసంధాన రోడ్ల విషయంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రజలు ఆరోపిస్తున్నారు.స్వాతంత్రం సిద్ధించి 78 యేండ్లు గడిచిన, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 12యేండ్లు ముగిసిన మనం కనీస అవసరాలు అయినా రోడ్ల గురించి అడుక్కోవడం మాట్లాడుకోవడం అంటే ఎంత వెనుకబడి ఉన్నామో ఆలోచించండి అమాయక ప్రజలారా ఇకనైనా నాయకులు, ప్రభుత్వాలు మేల్కొని మండల పరిధిలోని తదితర గ్రామాల ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం కట్టుదిట్టంగా పనిచేయాలి

### -శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేరిలింగంపల్లి, నవంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ సర్కిల్ లో ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు సమక్షంలో జరిగిన భారీ రోడ్డు షో లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని అన్నారు. కాలనీలలో, బస్తీలలో అందరి నోట హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలుపించుకుంటామని తెలిపినట్లు అన్నారు. విద్యావంతుడు యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి, జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్త ఉన్న నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలుపుంచుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, సిటీ యూత్ అధ్యక్షులు విజయ్ యాదవ్, కోయ్యడ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సమీక్ష సమావేశం జయప్రదం చేయండి

ఇచ్చోడ నవంబర్ 05,(నిజం చెపుతాం): అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ అన్ని మండలాల సీనియర్ నాయకులకు అలాగే ఇన్చార్జి అధ్యక్షులకు విజ్ఞప్తిచేస్తు, గురువారంఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జన్నారంలో ఉదయ%శీ% 11:00 గంటలకు జరుగుతుందనీ అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ,ఎంఎస్ పిరాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజ%శీ% వెంకటస్వామి మాదిగ,పాల్గొని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ..ఈనెల 17న చలో ఢిల్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అందరి సూచన అభిప్రాయాల సేకరణ విషయాలను సమీక్షలో తెలపడం జరుగుతుంది.. కావున మన ఆదిలాబాద్ జిల్లా 20 మండలాల ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.



# “జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీనే..”

### - శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా.



శేరిలింగంపల్లి, నవంబర్ 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేసారు. ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈరోజు 05/11/2025 న షేక్ పేట్ డివిజన్ షేక్ పేట్ గ్రామం లోని వెటర్నరీ కాలనీ లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేందర్ తో కలిసి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా సాయిబాబా గమాట్లాడుతూ “ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లో లేరు. వాళ్ళు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారు. కచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారు.అడుగడుగునా జనాలు హారతులతో మా అభ్యర్థి ని స్వాగతం పలుకుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురాబోయేది బిఆర్ఎస్ జెండా నే “అని తెలియజేశారు.

# నవంబర్ 25 నుంచి పౌల్ట్రీ ఇండియా ఎగ్జిబిషన్ 2025 : ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్






సోమాజిగూడ, నవంబర్ 5(నిజం చెప్తాం): దక్షిణాసియా లోనే అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్ ను నవంబర్ 25 నుంచి మూడు రోజులపాటు హైటెక్స్ లో నిర్వహిస్తున్నట్టు ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో ను “వన్ నేషన్ వన్ ఎక్స్పో” అనే థీమ్ తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 25న నోవోటెల్ లో నాలెడ్జ్ డే తో ఈ ఈవెంట్ ప్రారంభమవుతుందని,ఇందులో 1,500కి పైగా ప్రతినిధులు, 7కు పైగా అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటారన్నారు.ఈ ఈవెంట్ లో సస్టైనబుల్ ఫీడ్ సొల్యూషన్స్, ఆటోమేషన్, పౌల్ట్రీ వ్యాధులు, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చిస్తారని తెలిపారు. ప్రస్తుతం భారతదేశం గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానంలో, బ్రాయిలర్ మాంస ఉత్పత్తిలో నాలుగో స్థానంలో ఉందన్నారు. మాంసం ఉత్పత్తిలో ప్రతి సంవత్సరం 8 నుంచి 10% వృద్ధి చెందుతుందని, దేశ ఆర్థిక వ్యవస్థకు రూ.1.35 లక్షల కోట్లకు పైగా తోడ్పడుతూ, పోషకాహారం, గ్రామీణాభివృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదలకు కీలకంగా ఉందని తెలిపారు. వికసిత్ భారత్ దిశగా, భారత పౌల్ట్రీ రంగం గొప్పతనాన్ని ప్రపంచానికి ప్రదర్శించాలనే సంకల్పంతో ఐపీఇఎంఏ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ కు 50 దేశాల నుంచి 500కిపైగా ఎగ్జిబిటర్స్, 40 వేలకు పైగా సందర్శకులు పాల్గొంటారని తెలిపారు. 35,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆధునిక ఎగ్జిబిషన్ స్పేస్‌లో బ్రీడింగ్, హాచరీ ఆటోమేషన్, ఫీడ్ మిల్లింగ్, వెటర్నరీ ప్రొడక్ట్స్, హౌసింగ్, సస్టైనబుల్ ప్రాక్టీసెస్ వంటి తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర హ్యాచరీస్ జీ ఎం కె. జి. ఆనంద్, శ్రీనివాస ఫార్మా ఎండి చిట్టూరి సురేష్ రాయుడు, నేషనల్ ఎగ్ %ు% చికెన్ ప్రమోషన్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ కె. బాలస్వామి, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె. మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వి. నరసింహారెడ్డి, ఇండియన్ పౌల్ట్రీ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఐపీజేఏ) అధ్యక్షుడు ఎం.కె. వ్యాస్, కర్ణాటక పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ బ్రీడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్ పసుపర్తి, తమిళనాడు పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగరాజ్, ఆలిండియా పౌల్ట్రీ ప్రొడక్ట్స్ ఎక్స్ పోర్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి వలసన్ పి., తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ రవీందర్ రెడ్డి, నెక్ హైదరాబాద్ జోన్ ఛైర్మన్ గుర్రం చంద్రశేఖరరెడ్డి, టీపీఎఫ్ ప్రధాన కార్యదర్శి వి. భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేసిన మంత్రి జూపల్లి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

### - బీఆర్ఎస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



ఇచ్చోడ నవంబర్ 05,ఆ(నిజం చెపుతాం) : హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం ఊపందుకుంటోంది.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క స్థానిక నాయకులతో కలిసి బుధవారం బోరబండ డివిజన్ లో ప్రచారం చేపట్టారు.మహిళలతో కలిసి సుగుణక్క ఇంటింటా ప్రచారం చేస్తూ.. ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటేయాలని పేర్కొన్నారు. మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఆ ఇంటికి విద్యుత్ వెలుగులు వచ్చాయని చెప్పారు.హైదరాబాద్‌ను విశ్వనగరంగా, ట్రాఫిక్ రహిత రాజధానిగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సుగుణక్క కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న సూర్యాపేట జిల్లాకు సిపిఐ ప్రచార జాతర రాక

### - డిసెంబర్ 26న సిపిఐ శతవసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండి
### - సిపిఐ నేతలు బెజవాడ వెంకటేశ్వర్లు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

పాలకవీడు నవంబర్ 5 నిజం చెబుతాం న్యూస్ ఈనెల 20వ తేదీన సిపిఐ ప్రచార జాత సూర్యాపేట జిల్లాకు రానున్నదని అలాగే డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో లక్షలాది మందితో జరుగనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు పాలక వీడు మండలంలోని ఈ ప్రాంత ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం చేసి 5,000 మంది నవ యువ కిశోరాల్లాంటి యువకుల ఆత్మ బలిదానంతో నైజాంమోన్ని పారదోలి తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేసి పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర గల సిపిఐ పార్టీ 100 వార్షికోత్సవాలకు ప్రతి ఊరి నుంచి కదలి రావాలని, భారతదేశంలో మొట్టమొదటిసారిగా సంపూర్ణ స్వాతంత్రానికి పిలుపునిచ్చిన చరిత్ర ఉన్న కమ్యూనిస్టు పార్టీ... నందికొండ ప్రాజెక్టు సాధన కోసం అనేక ఉద్యమాలు చేసి నందికొండ ప్రాజెక్టు సాధించి ఈనాడు లక్షలాది ఎకరాలు పంటలు పండుతానికి ప్రధాన కారణ%శీ% సిపిఐ పార్టీ చేసిన పోరాట ఫలితమేనని అలాంటి సిపిఐ పార్టీ వార్షికోత్సవాలకు రాజకీయాలకు అతీతంగా అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులంతా చేయూత అందించి బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య పాలకుడు మండల కార్యదర్శి ముళ్ల జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు



## కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమం




**- ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, నవంబర్ 5/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణం లో హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ది. 5/11/2025 బుధవారం అయ్యప్ప స్వామి అలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, సంధ్య, కుమారుడు శివచరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, గురు స్వామి చిన్న పల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు మన్నెం దుర్గారావు, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి,కిషోర్,ఎడవెల్లిసత్యనారాయణరెడ్డి, యారవ సురేష్, గుంజ సురేష్, తిరుపతిరావు, మచ్చ శ్రీనివాస్, సుఖేందర్, సుదీర్, రాముగౌడ్, రవి, హరి, నాగయ్య,భరత్ ఈ కార్యక్రమం లో కొణతం చిన్న వెంకటరెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి, దేవులపల్లి శంకరాచారి, వీరారెడ్డి, పోనుగోటి శ్రీనివాసరావు, కర్రీ సూర్యనారాయణ రెడ్డి, భరత్ గౌడ్, రాంబాబు, అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..





నేరేడుచర్ల, నవంబర్ 5/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండల పట్టణం లో బుదవారం కార్తీక పౌర్ణమిఉ త్సాహంతో,భక్తిశ్రద్ధలతో మారుమోగుతున్నా. శివాలయాలు నిండా భక్తుల సందోహం, పూజా కార్యక్రమాలతో భక్తులు కిటకిటలాడుతున్నారు. మండల, పట్టణ ప్రాంతంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు నిర్వహిస్తూ భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఉసిరి చెట్టు కింద దీపారాధన చేసి, అరటి డొప్పలలో దీపాలు వెలిగించి నీళ్లల్లో వదిలే ఆచారం విశేషంగా కనిపించింది. భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తూ, కార్తీక దీపాలు వెలిగించి శివపూజలు చేస్తున్నారు. శివాలయ%శీ% లో భక్తులు. తెల్లవారుజాము నుంచే ఆలయాల వద్ద దీపారాధనలు, పూజలు ప్రారంభమయ్యాయి. నేరేడుచర్ల పట్టణం, శివాలయం అయ్యప్ప స్వామి దేవాలయం కనకదుర్గ నూతన రామాలయం, మండలంలో బూర్గుల తండా



సోమేశ్వర శివాలయం,ఆంజనేయ స్వామి దేవాలయం దిర్శించర్ల శివాలయం ,ఈ ఆలయ కమిటీ పూజారులు ఉగ్ర దండి శివప్రసాద్ శర్మ, ఇరువంటి శ్రీనివాస్ శాస్త్రి, శ్రీపాద శాస్త్రి విజయదుర్గాలయ ములుగు శ్రీనివాస్ చార్యులు, పాత నేరేడుచర్ల ఆంజనేయస్వామి పూజారి బుజ్జి అయ్యగారు, ప ణి కుమార్ . అయ్యప్ప స్వామి పూజారి శాస్త్రి, నూతన రామాలయం పూజారి శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాల నిర్వహించారు మహిళా భక్తులు దీపాలు వెలిగించారు. అలయ కమిటీ చైర్మన్, ప్రధాన కార్యదర్శులు రాచకొండ రామకోటేశ్వరరావు, చిత్తనూరు సత్యనారాయణ, కాణతం కృష్ణారెడ్డి,కొణతం చిన్న వెంకటరెడ్డి కొణతం సత్యనారాయణ రెడ్డి, కొణతం ఆదిరెడ్డి, నాగండ్ల శ్రీధర్, రాచకొండ నాగ మాధవ్, పర్యవేక్షణలో భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

## వేపల సింగారం గ్రామంలో పట్టపగులు దొంగల హల్ చల్




హుజూర్నగర్ మండలం నవంబర్ 5 నిజం చెపూతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం వే సింగారం గ్రామంలో పట్టపగలు దొంగలు హల్చల్ చేసినారు వివరాలకు వెళితే ముడెంగోపిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి ఇంట్లో మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయం చూసి దొంగలు తాళాలు తీసి సుమారు 5 తులాల బంగారు లక్ష్యా 50 వేల రూపాయలు నగదు దొంగలించినట్టుగా ఇంటి యజమాని చెప్పినారు ఇదే ఇంట్లో గత సంవత్సరం ఫ్యాషన్ బైకు దొంగతనం జరిగినది మరలా ఇప్పుడు నగదు బంగారం దొంగలించినట్టుగా గుర్తించినారు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నవి పోలీసు వారు దర్యాప్తు చేస్తున్నారు

## నూతన గ్రామపంచాయతీ భవనం కోసం తీర్మానం

హుజూర్నగర్ మండలం నవంబర్ 5 నిజం చెపూతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం మర్రిగూడెం గ్రామం లో జరిగిన గ్రామ పెద్దల సమావేశంలో మన గ్రామ పంచాయతీ భవనం శిధిలావస్థలో ఉన్నందున కొత్త గ్రామపంచాయతీ కొరకు గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు ఇట్టి సమావేశంలో గ్రామపంచాయతీ బిల్డింగు కొరకు పోతురాజు రమేష్ వారు రెండు కుంటల స్థలమును నిరాళంగా ఇచ్చినారు కావున గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గల్ల సైదులు వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు



నేరడిగొండ నవంబర్ 05(నిజం న్యూస్, ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలం లోని ఘన్పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నామ్ వాడే టైలర్ మధు శాంతాబాయి దంపతులకు ముగ్గురు సంతానం వారిలో పెద్దకొడుకు శ్రావణ్ కి అనారోగ్యంతో ఇన్ఫెక్షన్ వల్ల రెండు కిడ్నీలు చెడిపోవడం జరిగింది వ్యాధి మెరుగైనశాస్త్ర చికిత్స కోసం నిజామాబాదు ఆసుపత్రిలో రెండు లక్షల రూపాయలు ఖర్చు అయినవి చికిత్స పొందుతున్నాడు.చేతిలో ఉన్న డబ్బులతో చికిత్స అందించారు.గ్రూప్ సభ్యులకు నమస్కారం.ఎప్పుడు మనలో ఉంటూ ఎల్లపుడూ నవ్వుతూ పలకరిస్తు మనతో ఉండే మహాదు టైలర్ కొడుకు శ్రావణ్ కి కిడ్నీలో లో ఇన్ఫెక్షన్ వలన ఆరోగ్యం మరింత క్షీణించిది. మరింత మెరుగైన వైద్యం కోసం నాందేడ్ కి తీసుకొని వెళ్లారు మన వంతు బాధ్యతగా మనం మన శ్రావణ్ గారిని బ్రతికించలి కావున మన ఇచ్చే ప్రతి రూపాయి చాలా విలువ అయింది.కావున దాతలు ముందుకి రావాలి అని కోరుకుంటున్నాం.కానీ ఇప్పుడు వారి చేతిలో చిల్లి గవ్వ లేక ఆ పాపం ప్రాణాపాయ స్థితిలో ఉంది. మెరుగైన చికిత్స కోసం రూ 5లక్షల వరకు అవసరం ఉందని వైద్యులు సూచించారు. పాపం ప్రాణాలను కాపాడటం లో మన వంతు సహాయం అందిద్దాం.సహాయం అందించే వారు ఈ కింది నంబర్ కు అందిచగలరు.6305056537 ఫోన్ పే, గూగుల్ పే నంబర్

## నూతన చర్చ్ ప్రారంభ ఆరాధనలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 నిజం చెబుతాం నాచారం లో నూతన మందిర ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద చర్చి ప్రారంభం అవ్వడం సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు తను మీకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటాను అని ఆయన అన్నారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ ఐదు నిజం చేపుతాం కాప్రా డివిజన్ పరిధిలోని సాయి బాబా నగర్ కి చెందిన తాడెం వెన్నెల తాండూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో ఈమె



గాయపడి జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి చికిత్స పొందుతున్న ఈమెను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడి హాస్పిటల్ లో అయ్యే ఖర్చు ప్రభుత్వం నుంచి వచ్చేవిధంగా చేయడం జరిగింది అలాగే ఇలాంటి ప్రమాదాలుపునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన రహదారి భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ప్రసాద్ గౌడ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 నిజం చెబుతాం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని, మ్యాన్హోల్స్ చుట్టూ కాంక్రీట్ వేసి దృఢంగా ఉ ండేలా చూడాలని, హెవీ వెకిల్స్ వచ్చినప్పుడు తొందరగా పాడవకుండా ఉంటుందని, రోడ్డు నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అధ్యక్షులు మల్లేష్ గౌడ్, దాస్, మురళీ



చారి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సాయమ్మ మరణం పార్టీకి తీరం లోటు

హుజూర్ నగర్ నవంబర్ 5 నిజం చెపుతాం న్యూస్ పట్నంలోని సుందరయ్య నగర్ కు చెందిన రంగా సాయమ్మ (70) మరణం పార్టీకి తీరంలోని సిపిఐ(ఎం)పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సాయమ్మ అనారోగ్యంతో బుధవారం మరణించింది.ఆమె మృతదేహంపై పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయమ్మ తన జీవితకాలంలో ఎర్రజెండా నీడలో కొనసాగిందని సుందరయ్య నగర్ లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలుగా, సంఘం జిల్లా కమిటీ సభ్యులుగా,వ్యవసాయ కార్మికులను ఐక్యం చేసి వ్యవసాయ కూలీల కోసం జరిగిన పోరాటాల్లో ముఖ్య భూమిక పోషించిందని గుర్తు చేశారు.ఆమె మరణం వ్యవసాయ కార్మిక వర్గానికి,పార్టీకి తీరంలోట అన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి



బ్రహ్మం,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు తురక వీరయ్య, సీనియర్ నాయకులు పిట్టల నాగేశ్వరరావు,శాఖ కార్యదర్శిలు పంగా వెంకటి,ఇంటి తిరపయ్య, పంగా వెంకన్న,పంగా సీతయ్య తదితరులు పాల్గొన్నారు

## కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ సోమప్ప సోమేశ్వరా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సి.ఐ చరమంద రాజు కుటుంబ సభ్యులు

నేరేడుచర్ల, నవంబర్ 5/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం బూర్గుల్ తండా సోమప్ప సోమేశ్వరాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా చారిత్రాత్మక శ్రీసోమప్ప సోమేశ్వరాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు.నేరేడుచర్ల ఎస్ఐ. రవీందర్ నాయక్ఆలయ చైర్మన్ సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ పూజారి ఇరు వంటి శ్రీనివాస్ శాస్త్రిఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## భద్రాచలం సీతారామచంద్రస్వామి కుటుంబ సమేతంగా సందర్శన

**- సి డబ్ల్యూ సి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, ఏఐసీసీ మాజీ కార్యదర్శి,గిడుగు రుద్రరాజు**
**- ఐటీసీ గెస్ట్ హౌస్ లో శాలువా తో సత్కరించిన చంద్ర సంతోష్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 5 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలంబీ(సి డబ్ల్యూ సి)కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన టీ.పి.సి.సి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ భద్రాచలం, సీతారామచంద్ర స్వామి వారి దర్శనార్థం కుటుంబ సమేతంగా విచ్చేసిన (సి డబ్ల్యూ సి)కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ మాజీ కార్యదర్శి, మరియు ( ఏపీ సి సి)ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజుని సారపాక ఐ.టి.సి గెస్ట్ హౌస్ నందు శాలువాతో సత్కరించి స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిసిన....తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ , పినపాక నియోజకవర్గ టి.పి.సి.సి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ మరియు తాళ్లూరి చంద్రశేఖర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పొదేం వీరయ్య కు శుభాకాంక్షలు తెలియపరచిన భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్

భద్రాచలం నవంబర్ 5(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ను భద్రాచలం ఆయన క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిజాతీయ ఆదివాసీ కాంగ్రెస్ సలహా మండలి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించబడిన సందర్భంగాపోదేం వీరయ్య ని శాలువా. పూలబొకే తో సన్మానించి శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖాన్. భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీసెల్ అధ్యక్షులుఎస్.కె అలీమ్. గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్. ప్రధాన కార్యదర్శి ఎస్.కె కాసిం పాషా. ఉపాధ్యక్షులు ఎండి. అలీ. సైరుద్దీన్.



సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్. మైనార్టీ సెల్ మహిళా విభాగం ముంతాజ్ బేగం. ఎస్.కె సహిర. రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

# నరహరి జానకమ్మ కి గణ నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పాలేరు, నాచేపల్లి. నవంబర్ 05 ( నిజం చెపుతాం న్యూస్ )05-11-2025 న పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో నరహరి జానకమ్మ ఫోటో కి పూలు దండా వేసి, పూలు చల్లి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినా కాంగ్రెస్ పార్టీ నాయకులు.మన రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చనిపోయినా కుటుంబ ఖర్చుల నిమిత్తం కొరకు 10000/- రూపాయలు ఇచ్చినారు.ఈ కార్య క్రమం లో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్ సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కొడాలి గోవిందరావు, కుక్కల హనుమంత్ రావు, నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్రా నాగప్రసాద్, మాజీ ఎం పి టి సి మక్తాల రామకృష్ణ, గారపాటి లక్ష్మి నారాయణ, మాజీ పిఏసిఎస్ పచ్చా తిరుపతయ్య, రాయల రాజేందర్,



కోదండం, జాడ శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు చిలకల లింగయ్య, గరిక ఎల్లయ్య, సంగేపూ గురవయ్య, కాలపొంగు వీరబాబు(ట్రైసాన్), బొడ్డు ఏసుపాదం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా ప్రారంభమైన ప్రెస్ క్లబ్ కార్యాలయం







**- మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించిన రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు..**

**- ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ ను ఆవిష్కరించిన రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు..**

మధిర అక్టోబర్ 5 నిజం చెపుతాం మధిర నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ రోడ్డు లక్ష్మి మెడికల్ ఎదురుగా మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని మధిర రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు ప్రారంభించారు. బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జివి, సెక్రటరీ అరుణ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు గౌరవ సలహాదారులు తమ్మారపు బ్రహ్మం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ ను రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు లంక కొండయ్య, ఆర్కే ఫౌండేషన్ రామకృష్ణ ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ ఉపాధ్యక్షు లు వంగూరు గోపి, లిక్కి రవీందర్ ప్రచార కార్యదర్శి అర్జున్ సహాయ కార్యదర్శులు వాసు సుధీర్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు చారుగొండ్ల నరసింహమూర్తి బాణాల శంకరాచారి గౌతమ్ ,కార్యవర్గ సభ్యులు లు తదితరులు

# ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నిర్మాతలు కా..నీలం

**- రామచంద్రయ్య, కా..జెసిఎస్ ల ఆశయా సాధనకై పోరాడుదాం**

భద్రాచలం నవంబర్ 5(నిజం చెప్పుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నవంబర్ 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) రాష్ట్ర కార్యవర్గ పిలుపులో భాగంగా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి తోడ్పాటు అందించిన మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య, ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లు అమరత్వం పొందిన ఇల్లందు మండలం, బొజ్జయిగూడెం గ్రామ శివారు ( ప్రస్తుతం కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారి ) నా, వారు అమరత్వం పొంది 50 సంవత్సరాలు సందర్భంగా వారికి విప్లవ జోహర్లు అర్పిస్తూపి.డి.ఎస్.యూ బిగి పిడికిలి జెండాను పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు వి విజయ్ ఎగురవేసరు. జిల్లా కార్యదర్శి జె గణేష్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.శాస్త్రీయ విద్యాసాధన కోసం, సమ సమాజ స్థాపన కోసం నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ పోరాటాల ప్రేరణతో ఉస్మానియా అరుణతార కా.జార్జిరెడ్డి అందించిన ప్రగతిశీల విద్యార్థి ఉ ద్యమాన్ని కొనసాగింపుగా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్త విస్తరణచేసి నిర్మాణ రూపాన్ని తెచ్చిన ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి కా..జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, ఉద్యమ నిర్మాణానికి ఉపాధ్యాయ మ్యాజీ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య ఎంతో తోడ్పాటును అందించారు. ఉ ద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులకు అండగా నిలిచి విద్యార్థులను ఎంతో చైతన్యపరిచి ముందుకు సాగుతున్న క్రమంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ కాలంలో నాటి పోలీసులు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను నీలం రామచంద్రయ్యలను విజయవాడలో పట్టుకొని హత్య చేసి నాటి చీకటి గండ్ల ప్రాంతమైన ఇక్కడే వారి భౌతిక కాయాలను వదిలేసారు అని, వారు అమరత్వం పొంది 50 సంవత్సరాలు పూర్తయిన నేటికీ వారి పోరాట స్పూర్తి విద్యార్థులను చైతన్య పరుస్తుందని అన్నారు.నేటికీ సమాజంలో దోపిడీ, పీడనా, వివక్షత లు కొనసాగుతునే ఉన్నాయి. అవి నేటికీ మరింత ఎక్కువ అయ్యాయి. ఇవి రూపం మారుస్తున్నాయి తప్ప వాటి మూలాలు అవశేషాలు అదేవిధంగా కొనసాగుతున్నాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ పార్లమెంటరీ ఫాసింజం అమలుకు పూనుకున్నాది. ప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్నది. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న మేధావులను, ప్రజలను, విప్లవ కారులను, తీవ్ర నిర్భధాలకు గురిచేస్తున్నారు. ఉద్యమకారులను అర్బన్ నక్సలైట్ల పేరుతో అణిచివేయ చూస్తున్నారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యకు మతం రంగును పులమాలని చూస్తున్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలను పెంచి పోషించి విద్యను వ్యాపారీకరణ చేసి పేదవానికి నేడు విద్యను అందరిని ద్రాక్షగా మార్చారు. సెంట్రల్ యూనివర్సిటీలలో మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తున్నారు రాష్ట్ర యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారు ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకువచ్చి ఉన్నత విద్యను పేదవానికి మరింత దూరాన్ని చేస్తున్నారు. ఈ క్రమంలోనే అందరికీ ఉచిత, సమాన, నాణ్యమైన విద్య కొరకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉ ందని, అసమానతలు లేని సమాజ నిర్మాణం కొరకు శాస్త్రీయ విద్య సాధన ద్యేయంగా, సమ సమాజ లక్ష్యంతో ముందుకు సాగాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి.చందు.సాయికుమార్. అరుణ్. సంతోష్.గణేష్.చరణ్.తదితరులు పాల్గొన్నారు.





# నేలకొండపల్లి మండలం లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం

**- మరణించిన వారి కుటుంబాలకు సాయాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు**

పాలేరు, నేలకొండపల్లి. నవంబర్ 05 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన 32 కుటుంబాలకు రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం చేశారు. మరణించిన వారి కుటుంబానికి పదివేల రూపాయలను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ద్వారా పాలేరు నియోజకవర్గంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నారన్నారు. బుధవారం నేలకొండపల్లి మండలం లో మరణించిన 32 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి పదివేల రూపాయలు అందించామని వారు తెలిపారు. ఒకవైపు ప్రభుత్వం ద్వారా వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం తో పాటు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారు చెప్పారు. పాలేరు ప్రజలకు పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్న గొప్ప నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని వారు అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద







రావు, బొడ్డు బొందయ్య, మండల నాయకులు కుక్కల హనుమంతరావు, వంగవీటి నాగేశ్వరరావు, గోళ్ళ శ్రీను, మరికంటి రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ టిఆర్ఎస్ (డి) పార్టీ ఏకైక లక్ష్యం

**- టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

భద్రాచలం నవంబర్ 5(నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సామాజిక తెలంగాణ, బహుజన వాదం సాధించబడలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందముగా ఉన్నది ఏరంగము అభివృద్ధి చెందలేదు.సామాజికంగా ఏ రంగంలో తెలంగాణ ముందంజలోకి పోలేకపోయింది.,మన నిధులు మనకు రాలే, మన నీళ్లు మనకు రాలే, మన నియామకాలు మనకు రాలేదుప్రత్యేక రాష్ట్రంగా మిగులు బడ్జెట్ గా ఏర్పడిన తెలంగాణ అప్పుల తెలంగాణగా, ఎడారి తెలంగాణగా, బానిస తెలంగాణగా, బతకలేని తెలంగాణగా మారిపోయినది టిఆర్ఎస్



(డి )పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే సామాజిక తెలంగాణ, బహుజన వాదాన్ని ముందుకు తీసుకుపోతుంది.విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి కల్పన రంగాలలో దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో పెడతామని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# అధిక లోడు లారీల వల్ల అస్వస్థంగా మారుతున్న భద్రాచలం రోడ్లు

భద్రాచలం నవంబర్ 5(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణంలో చర్ల రోడ్డు, కూనవరం రోడ్డు, ఐ టి డి ఎ రోడ్, రాముల వారి గుడి రోడ్డు ఇలా ఏ రోడ్డు చూసినా గుంతలమయంతో అస్తవ్యస్తంగా మారాయని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్ అన్నారు. రోడ్లమీద వెళ్లాలంటేనే గుంతల వల్ల రోడ్డు ప్రమాదం ఎక్కడ జరుగుతుందొనని భయంతో ప్రజలు గడపాల్సిన పరిస్థితి ఏర్పడదని, లారీలు, ట్రాక్టర్ల వలన



ప్రధాన రహదారులే కాకుండా ప్రతి వీధిలో గుంతలు ఏర్పడి ప్రమాదాలకుకారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు గుంతలు పోల్చడంలో నిర్లక్ష్యం వహించడం వలన ప్రతిరోజు ఏదో రూపంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. భద్రాచలం రోడ్లను బాగుపరిచేందుకు ఎంపీ ,ఎమ్మెల్యే, ప్రత్యేక చొరవ చూపించాలని దళిత ప్రజా సంఘం వారిని కోరారు. లేని పక్షంలో ప్రజలతో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

# ప్రజాక్షేత్రంలో జర్నలిస్టులు పాత్ర కీలకం..

**- ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయండి**

**- ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు..**

**- మధిరలో జర్నలిస్టులకు కేరాఫ్ అడ్రస్ గా ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేసిన మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీకి అభినందనలు తెలిపిన ముఖ్య అతిథులు.**

మధిర అక్టోబర్ 5 నిజం చెపుతాం ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నీతి నిజాయితీ నిబద్ధత తో జర్నలిస్టులు పనిచేయాలని అప్పుడే ప్రజాక్షేత్రంలో జర్నలిస్టులకు గౌరవ ఉంటుందని రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవి అధ్యక్షతన జరిగిన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలోని ఫోర్త్ ఎస్టేట్ గా జర్నలిస్టులకు కీలకమైన పాత్ర ఉందని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించి ప్రజల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యల గురించి తెలుసుకోవాలని, కొంతమంది జర్నలిస్టులు జర్నలిజం డిప్లమా లాంటి కోర్సులు చేసి జర్నలిజం పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టులకు ఒక కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ ని ఈ సందర్భంగా అభినందించారు. ముందుగా మధిర ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ ను రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులను ప్రెస్ క్లబ్ కమిటీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రెటరీ అరుణ్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు గౌరవ సలహాదారులు తమ్మారపు బ్రహ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ ప్రచార కార్యదర్శి అర్జున్ ఉపాధ్యక్షులు వంగూరు గోపి లిక్కి రవీందర్ సహాయ కార్యదర్శిలు చల్ల నరసింహారెడ్డి వాసు సుధీర్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు చారుగొండ్ల నరసింహమూర్తి బాణాల శంకరాచారి, గౌతమ్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నరహరి జానకమ్మ కి గణ నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పాలేరు, నాచేపల్లి. నవంబర్ 05 ( నిజం చెపుతాం న్యూస్ ) 05-11-2025 న పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో నరహరి జానకమ్మ ఫోటో కి పూలు దండా వేసి, పూలు చల్లి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినా కాంగ్రెస్ పార్టీ నాయకులు.మన రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చనిపోయినా కుటుంబ ఖర్చుల నిమిత్తం కొరకు 10000/- రూపాయలు ఇచ్చినారు.ఈ కార్య క్రమం లో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎస్ సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కొడాలి గోవిందరావు, కుక్కల హనుమంత్ రావు, నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్రా నాగప్రసాద్, మాజీ ఎం పి టి సి మక్తాల రామకృష్ణ, గారపాటి లక్ష్మి నారాయణ, మాజీ పిఏసిఎస్ పచ్చా తిరుపతయ్య, రాయల రాజేందర్, కోదండం, జాడ శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు చిలకల లింగయ్య, గరిక ఎల్లయ్య, సంగేపూ గురవయ్య, కాలపొంగు వీరబాబు(ట్రైసాన్), బొడ్డు ఏసుపాదం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక పౌర్ణమి సందర్భంగా మారుమోగిన శివాలయాలు

## భక్తులతో కిటకిటలాడిన మణుగూరు కొండాయిగూడెం శివాలయాలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 5 (నిజం చెప్తుతాం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం తెల్లవారుజామున నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. శివాలయాల ప్రాంగణం "హర హర మహాదేవ" నినాదాలతో మారుమోగింది. మహిళలు దీపాలు వెలిగించి కార్తీక దీపోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. యువత, వృద్ధులు, చిన్నారులు తేడా లేకుండా భక్తి పరవశంలో పాల్గొన్నారు. ఆలయాల వద్ద స్థానిక పూజారులు అభిషేకాలు, రుద్రాభిషేకాలు, హారతులు నిర్వహించారు.కార్తీక మాసం చివరి పౌర్ణమి కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో



తరలివచ్చారు. గ్రామస్థులు భక్తులకు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొత్తంగా, కార్తీక పౌర్ణమి సందర్భంగా మణుగూరు కొండాయిగూడెం శివాలయాలు భక్తి జ్వాలలతో కళకళలాడాయి.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**- సర్వం కోల్పోయిన బాధితులు**
**- సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం**
**- ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని వేడుకోలు**

చర్ల,నవంబర్ 5(నిజం చెప్తుతాం) : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇళు కాలిపోయిన సంఘటన బుధవారం మండల పరిధిలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కలివేరు పంచాయతీ పరిధిలో గల బట్టి గూడెం గ్రామానికి ఇర్ప నాగేష్, లక్ష్మి దంపతులకు ఇళ్లు షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించి క్షణాల్లో కాలిపోయింది.ఒకే ఇంట్లో నాగేష్ అతడి తమ్ముడు మున్న నివాసం ఉంటున్నారు. అయితే రోజు మాదిరిగానే బుధవారం సైతం సదరు కుటుంబ సభ్యులు కూలి పనులకు వెళ్లడంతో ఇంట్లో విద్యుత్ సర్క్యూట్ అయ్యి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి... ఇరుగుపొరుగు వారు నాగేష్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారు అక్కడికి చేరుకునే లోపే తీవ్రనష్టం వాటిల్లింది! కష్టపడి కట్టుకున్న ఇళ్లు ఇంట్లో ఉన్న డబ్బు బట్టలు సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు..... దాదాపు మూడు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిట్లు తెలుపుతున్నారు. ప్రభుత్వం,దాతలు స్పందించి తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు...

# పట్టుదలతో చదివి ఉన్నతులు కావాలి





**- వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్**

చర్ల, నవంబర్ 5 ( నిజం చెప్తుతాం ) : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రభుత్వ ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు అన్నారు. చర్లకు చెందిన రైతు కొత్తపల్లి సుభాష్ చంద్రబోస్ – నాగమణి దంపతులు వారి కుటుంబ సభ్యులయిన ఉప్పులూరి సత్యం – ఉప్పులూరి వీర వెంకటలక్ష్మి దంపతులు, శ్రీహరి, కృష్ణార్జున్ రావుల జ్ఞాపకార్థం వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యంతో పాటు విద్యార్థులకు భోజనం, పండ్లు, స్వీట్స్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహారావు మాట్లాడారు. విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా చదువులపైనే శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేసారు. చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని, చదువుకొని ఉద్యోగం సాదించిన వారు ఉన్నత స్థితిలో ఉన్నారని, ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితాన్ని సుస్థిరం చేసుకోవాలని సూచించారు. వనవాసీ కళ్యాణ పరిషత్ సంస్థ స్థాపన గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకే ఉన్నదన్న విషయాన్ని గమనంలోకి తీసుకొని క్రమశిక్షణతో మెలగి సంస్థకు పేరు ప్రతిష్టతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు దాతల సహకారం సైతం మరువలేనిదని అన్నారు. సంస్థకు ప్రభుత్వాల నుండి ఎటువంటి ఆదాయం సమకూరదని, కేవలం దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నామని, ఈ విషయాన్ని గమనంలోకి తీసుకుని దాతలు సహకారమందించడం శుభపరిణామమని పేర్కొన్నారు. విద్యార్థులు దాతల నమ్మకానికి అనుగుణంగా విద్యనభ్యసించి జీవితంలో స్థిరపడాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, కొమరం భీం విద్యార్థి నిలయం అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, ఉప కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, లవన్ కుమార్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0

**- సిఎంపిఎఫ్ పెన్షనర్లు సిపిఆర్ఎంఎస్ కార్డుదారుల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ల నిర్వహణ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, కొత్తగూడెం నవంబర్ 5( నిజం చెప్తుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో డిజిటల్ సాధికారత పెంచాలనే ఉద్దేశంతో పెన్షనర్స్ అందరూ తమ అండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ – సిఎంపిఎఫ్ఓ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నామని, ఇందులో భాగముగా సిఎంపిఎఫ్ఓ పెన్షన్ పొందే సిపిఆర్ఎంఎస్ కార్డులు గల సింగరేణి మాజీ ఉద్యోగుల కొరకు కార్పొరేట్ ఏరియాలో నవంబర్ 6 నాడు ఉదయం 10.30 గంటలకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను నిర్వహిస్తామని కావున ఈ పెన్షనర్లు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు సద్వినియోగ పరచుకోవాలని జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ %ఏ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లకు విచ్చేసే సిఎంపిఎఫ్ఓ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు ఉదయం 10.30 గంటల లోగా ఈ క్రింద తెలిపిన ధృవ పత్రాలను తమ వెంట తీసుకురాగలరు. భార్య భర్తల ఇరువురి ఆధార్ కార్డు జిరాక్స్ సిఎంపిఎఫ్ఓ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారుల మొబైల్ ఫోన్ (ఓటిపి కొరకు)పెన్షన్ పేమెంట్ ఆర్డర్/ సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్ జిరాక్స్ లు బ్యాంక్అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని రావలసిందిగా కోరిన జిఎం పర్సనల్ వెల్ఫేర్ కొత్తగూడెం కార్పొరేట్.

# ఘనంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు జన్మదిన వేడుకలు





కోదాడ, నవంబర్ 05 ( నిజం చెప్తుతాం ) కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో అనంతగిరి లోని రామాలయంలో వేనేపల్లి అభిమానుల మధ్య ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ముందుగా రామాలయంలో స్వామివారికి వేనేపల్లి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్ని పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులను శాలువా, పూల బొకే, గజమాలలతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎర్నేని బాబు, కందుల కోటేశ్వరరావు, కీసర సంతోష్ రెడ్డి, వేనేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చందర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు

**- కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు**



కోదాడ,నవంబర్ 05 ( నిజం చెప్తుతాం )కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చంద్రరావు జన్మదిన సందర్భంగా బుధవారం వారి నివాసంలో శుభాకాంక్షలు తెలియజేసిన కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని జరుపుకోవాలని అన్నారు.

# అఖిలాకు అండగా సెంట్రల్ యూనియన్





**- ఎక్సైజ్ మహిళ కానిస్టేబుల్.ఆత్మహత్యాయత్నం**
**- స్పందించిన సెంట్రల్ యూనియన్ నాయకులు**
**- ఎక్స్చేంజ్ సూపరిండెంట్ కు వినతి పత్రం అందజేసిన యూనియన్ నాయకులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ కొత్తగూడెం నవంబర్ 5 (నిజం చెప్తుతాం): భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలో గత మూడు రోజులుగా విధులను బహిష్కరిస్తున్న కొత్తగూడెం ఎక్స్చేంజ్ శాఖ ఉద్యోగులు. గత మూడు రోజుల క్రితం సీఐ వేధింపులు తట్టుకోలేక ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో ఎక్స్చేంజ్ శాఖలో ప్రకంపనాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా అఖిలకు సంఘీభావంగా బుధవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో బాధితురాలను పరామర్శించిన సెంట్రల్ యూనియన్ నాయకులు.అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్ జానయ్య కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతిపత్రం స్వీకరించిన సూపరిండెంట్ జానయ్య మాట్లాడుతూ నిష్పక్షపాతంగా జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు. కిందిస్థాయి అధికారులకు కానిస్టేబుల్ లకు ఏ సమస్య వచ్చిన ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలని ఎటువంటి అగైత్యాలు కు పాల్పడవద్దని అన్నారు. క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలతో అందరికీ ఇబ్బందులు తలెత్తుతాయని అదేవిధంగా మీ భవిష్యత్తుకు నష్టం కలుగుతుందని ఈ సందర్భంగా సూచించారు .తప్పుచేసిన ఎంతటి వారనైనా శిక్ష తప్పదా అని విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రాజిరెడ్డి మాట్లాడుతూ ఎక్స్చేంజ్ మహిళ కానిస్టేబుల్ కు మద్దతుగా హైదరాబాద్ నుంచి ఇక్కడికి రావడం జరిగిందని ఎక్స్చేంజి డిపార్ట్మెంట్లో లో ఎవరికి ఏ కష్టం వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని పూర్తి వివరాలు మహిళ కానిస్టేబుల్ ని అడిగి తెలుసుకోవడం జరిగిందని విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూపరిండెంట్ జానయ్య ను కోరినామని వారన్నారు.

# కోదాడ నయ నగర్‌లో ఎంఎం సోలార్ సొల్యూషన్స్ బ్రాంచ్ ఘన ప్రారంభం

**- సోలార్ అపెక్స్ తో విద్యుత్ బిల్లులపై 100% ఆదా.**
**- సోలార్ విద్యుత్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయల సబ్సిడీ**



కోదాడ,నవంబర్ 05 ( నిజం చెప్తుతాం ) యువత ఆధునిక వ్యాపార సంస్థలను ఎంచుకోవడం అభినందనీయం ప్రజలు సోలార్ విద్యుత్తును వినియోగించుకొని విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవాలని టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహబూబ్ జానీ, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు,అల్తాఫ్ హుస్సేన్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని నయానగర్ చిన్న మసీదు సమీపంలో నూతనంగా (ఎంఎం) సోలార్ సొల్యూషన్స్ బ్రాంచ్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. సోలార్ అపెక్స్ తో సౌర విద్యుత్తును సులభతరం చేస్తుందన్నారు. సౌర విద్యుత్తు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఎం సోలార్ సొల్యూషన్స్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.యువత ఆధునిక వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎం సోలార్ సొల్యూషన్స్ నిర్వాహకులు షేక్ మోసిన్, ఎపెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ షోహబ్ అలీ, కో ఫౌండర్ మహమ్మద్ నాజీమ్ షరీఫ్ సేల్స్ హెడ్ షకీబ్ ,ఇర్ఫాన్, నాయకులు మహబూబ్ జానీ అల్తాఫ్ హుస్సేన్ కందుల కోటేశ్వరరావు షేక్ షఫీ షాబుద్దీన్ గంధం యాదగిరి భాజాన్ జహీర్ మహమూద్ అంబటి కర్ర శ్రీనివాసరావు కంపెనీ ప్రతినిధులు స్థానిక యువకులు తదితరులు ఉన్నారు.

# ముఖంచాటేసిన మెడికల్ షాప్ నిర్వాహకులు

మాడ్గుల నవంబర్ 05 (నిజం చెపుతాం): నిబంధనలకు విరుద్ధంగా మెడిసిన్ అమ్ముతున్న మెడికల్ షాప్ ల నిర్వాహకులు రంగారెడ్డి జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ స్రవంతి తనిఖీలు నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారం పసిగట్టిన మెడికల్ బకాసురులు షాపులు బంద్ చేసి ఉదయం నుండి సాయంత్రం వరకు జారుకున్నట్టు మండలంలో విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రంగారెడ్డి జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహిస్తుండగా మండల కేంద్రంతో పాటు పరిధిలోని గ్రామాల మెడికల్ షాప్ నిర్వాహకులు, ప్రథమ చికిత్స కేంద్రాల నిర్వహకులు జారుకోవడంలో అంతర్యం ఏమిటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహించిన సమయంలో మండల కేంద్రంలోని ఓ మెడికల్ షాపులో నిషేధిత మందులతోపాటు అక్రమ మందులు అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీల సమయంలో మండల కేంద్రంతో పాటు పరిధిలోని గ్రామాలలో మూసి ఉన్న మెడికల్ షాపులను మరోసారి



తనిఖీ చేసి అక్రమ మందు అమ్మిన మెడికల్ షాప్ నిర్వాకులపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా మెడికల్ షాప్ నిర్వాహకులు నిబంధనల మేరకు మందులు విక్రయిస్తారా మరోసారి తనిఖీల సమయంలో జారుకుంటారా మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

# ఆధ్యాంతం శివమయం!అణువణువు పరమేశ్వరుని ప్రతిరూపం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 నిజం చెపుతాం ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా నాల్గోవ రోజు





మొదటగా దీపారాధనతో ప్రారంభమై, శ్రీవల్లి శ్రీదేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింద అనంతరం భారత తీర్థ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచనా సూక్తులు, సనాతన ధర్మ గురించి నేటి పిల్లలకు పెద్దలు నేర్పించాల్సిన విద్యాబుద్ధులను వివరించారు. అదేవిధంగా ప్రముఖ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ శ్రీ రామ శర్మ అనుగ్రహభాషణం ద్వారా కార్తీక మాస దీపం గురించి వివరించి ఈ దీపోత్సవ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్రాభిషేకం, భస్మ లింగార్చన, అదేవిధంగా మహా మంగళ హారతులు భక్తులను మైమరిపించాయితదుపరి పిల్ల, పెద్దల భక్తి గీతాలతో పరమశివుని భక్తి లీలామాయలో భక్తులు మునిగి తేలియాడారుఈ కార్యక్రమంలో మేడ్చల్ %ు% మల్కాజ్గిరి జిల్లా కోర్టు జడ్జి బాల భాస్కర్ వారి కుటుంబసభ్యులు ఉప్పల్ గ్రామ పెద్దలు దుబ్బ నరసింహారెడ్డి మేకల శివారెడ్డి సల్ల రాజి రెడ్డి సల్ల వీరారెడ్డి షామీర్పేట్ ధర్మారెడ్డి కందికంటి అశోక్ కుమార్ గౌడ్ సిఐ భాస్కర్ ఎస్ఐ భాస్కర్ నాయక్ అదేవిధంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగయత్ వాసులు, మహిళలు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమశివుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ కే 130 కుల సంఘాలు, 40 బీసీ సంఘాలకు మద్దతు



## బీసీ అభ్యర్థుల గెలుపుతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం

## రాజకీయ పార్టీలకు అతీతంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి

సోమాజిగూడ, నవంబర్ 5(నిజం చెప్తాం): రాజకీయ పార్టీలకతీతంగా బీసీలంతా ఐక్యమత్యంతో బీసీ అభ్యర్థులకు ఓటు వేయడం ద్వారా బీసీలను గెలిపించుకుంటేనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాలు బీసీ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగుతుందని ఈ ఎన్నికలు మూడు పార్టీల మధ్యన కాదని ఇది మూడు కులాల మధ్యన జరిగే ఎన్నికని బడుగుల ఆత్మగౌరవానికి బలిసినోళ్ల ఆధిపత్యానికి, ధర్మానికి అధర్మానికి మధ్యన జరుగుతున్న ఎన్నికలని ఈ ఎన్నికలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లు అంతా రాజకీయ పార్టీల జెండాలను, ఎజెండాలను పక్కనపెట్టి బీసీ అభ్యర్థి అయినటువంటి నవీన్ యాదవ్ కు 130 బీసీ కుల సంఘాలు 40 బీసీ సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ప్రస్తుత ఎన్నికల్లో గెలిపించడం చారిత్రాత్మక సందర్భమని, నవీన్ యాదవ్ గెలుపు తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజకీయాలకు మలుపు అని, జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీసీ అభ్యర్థి గెలవడం ద్వారా వచ్చే 2028 సాధారణ ఎన్నికలలో బీసీ అభ్యర్థులే గెలుపు గుర్రాలుగా ఉంటారని, తద్వారా బీసీల రాజ్యాధికారానికి ఈ ఊప ఎన్నిక నాంది పలుకుతుందని ఆయన అన్నారు. గతంలో నాగార్జునసాగర్ ఉపఎన్నిక వచ్చిన సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నోముల భగత్ కు పార్టీలకతీతంగా మద్దతు ఇచ్చి బీసీలు గెలిపించారనీ, అలాగే హుజురాబాద్ లో జరిగిన ఉప ఎన్నికలలో కూడా బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు రాజకీయ పార్టీల కచ్చితంగా బీసీలంతా మద్దతు ఇచ్చి ఈటల రాజేందర్ గెలుపుకు బీసీలు తోడ్పడ్డారని, ఇప్పుడు కూడా ఇదే విధంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో జరిగే ఉప ఎన్నికలలో రాజకీయ పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ పార్టీలకతీతంగా గెలిపించి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు చరిత్ర సృష్టించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ ఏ కులాల రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఏం బాగయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఎంబీసీ సంఘం అధ్యక్షులు వీరస్వామి, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి మల్లయ్య, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కావుల జగన్నాథం, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్, ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేందర్, గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, చత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర నాయకులు భూదాని సదానందం, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసచారి, మహిళా సంఘం అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల, ఎస్సీ ఎస్టీ బీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నరసింహ నాయక్, బీసీ నేతలు జాజుల లింగం గౌడ్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంతయ్య, కే గోపి, ఎం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గలీకుంటూ టీకాలు తప్పనిసరి

నేరడిగొండ నవంబర్ 05(నిజం న్యూస్): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని బుద్ధికొండ గ్రామం లో ఈరోజు ఉదయం పశువైద్య అధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు 150 పశువులకు వేశారు. డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ టీకాలపై అనుమానాలు వీడి ప్రతి ఒక్కరు కూడా తమ యొక్క పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను ఇప్పించాలని తెలియజేశారు.ఇందులో పశు వైద్య సిబ్బంది వి ఎల్ ఓ రమణ, గోపాలమిత్ర కూన సురేష్, అరుణ్, శివ ఉన్నారు.



# ఎంబిబిఎస్ సీటు సాధించిన పద్వల్ ధీరజ్ ను వారి తల్లిదండ్రులను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ నవంబర్ 05,(నిజం చెపుతాం): బజార్ హత్నూర్ మండలంలోని చందునాయక్ తండా గ్రామానికి చెందిన పద్వల్ ప్రకాష్ దుర్పత బాయి కుమారుడు పద్వల్ ధీరజ్ నీట్ పరీక్ష ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం వారి అభినదించారు . అదేవిధంగా వారితో పాటు వారి తల్లిదండ్రులను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్వల్ బాలాజీ, ఫడ్ జ్ఞానేశ్వర్ మరియు తదితరులు ఉన్నారు.



# గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక





**- అధ్యక్షుడిగా పందుల యాదగిరి,**

**- ప్రధాన కార్యదర్శిగా నీళ్ల రాజు**

సంస్థాన్ నారాయణపురం,నవంబర్05,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గౌడ సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా మొగుదాల సత్తయ్య గౌడ్,పాలకుర్ల యాదయ్య గౌడ్,బద్దం యాదయ్య గౌడ్,అధ్యక్షుడిగా పందుల యాదగిరి,ప్రధాన కార్యదర్శిగా నీళ్ల రాజు,ఉపాధ్యక్షులుగా పెద్దగోని విష్ణు,కోశాధికారిగా వీరమల్ల జంగయ్య,సహాయ కార్యదర్శిగా పట్నం బాలకృష్ణ,ప్రచార కార్యదర్శిగా కొండ నవీన్,కార్యవర్గ సభ్యులుగా పాలకుర్ల శ్రీను,మారగొని స్వామి,ఐటిపాముల అంజయ్య,నీళ్ల శ్రీశైలం,బద్దం యాదయ్య,దూసరి నారాయణ,లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి గౌడ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.గౌడ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ పెద్దలు వీరమల్ల యాదయ్య నీళ్ళ గాలయ్య,బద్దం బాలరాజు,మాధగొని బాలరాజు,పల్లె రాములు,కొండ రవి పాలకూర్ల స్వామి రాపర్తి కరుణాకర్,కొండ సత్తయ్య గునిగంటి బాలరాజ్ బండారు యాదయ్య గునిగంటి రాజు,సురిగి శ్రీశైలం,పల్లె ఆనంద్ పెద్దగోని సత్యనారాయణ,తదితరులు,పాల్గొన్నారు

# భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**- మెగా హెల్త్ క్యాంప్ ను కళ్లద్దాల పంపిణీ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 నిజం చెపుతాం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేర్థం భాస్కర్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూల మాల వేసి అనంతరం పెద్ద భాస్కర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలుక నగర్ లో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపు లో పాల్గొని కళ్ళ అద్దాలు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో మంత్రి జూపల్లి కృష్ణా రావు తో కలిసి పాల్గొన్న తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 నిజం చెపుతాం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయంకోసం కాంగ్రెస్ పార్టీ ప్రచార యాత్ర కొనసాగుతోంది ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్యంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు పాల్గొని, ప్రజలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఘట్కేసర్ మండల






కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్ మంత్రి జూపల్లి కృష్ణా రావు తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలుసుకుని, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు శరత్ గౌడ్, పఠాన్, సుధాకర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్లాపురం శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్,డైరెక్టర్ అశోక్





సంస్థాన్ నారాయణపురం,నవంబర్05,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరలో ముఖ్యఅతిదిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్,డైరెక్టర్ అశోక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.చిల్లపురం జాతరకు తరలివస్తున్న భక్తుల కొరకై హెల్త్ క్యాంప్,మంచి నీటి సదుపాయాలు కలుగజేశారు.మును ముందు ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలను అందజేస్తారని,భక్తుల కి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి ఫౌండేషన్ సభ్యులు,అభిమానులు,భక్తులు, తదితరులు,పాల్గొన్నారు.

## కోలాహలంగా కార్తిక పౌర్ణమి పూజలు





తొర్రూర్ టౌన్ నవంబర్ 6(నిజం చెపుతాం)ఈరోజు తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో పాటి మీద దేవాలయంలో కార్తిక పౌర్ణమి పూజలు ఉదయం నాలుగు గంటల నుంచి దీపారాధన మరియు అభిషేకాలు శివనామ స్మరణతో దేవాలయాలు కలకల లాడాయి అలాగే సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈరోజు అయ్యప్ప స్వామి మాలలు భక్తులు అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారణ వేసుకున్నారు నీ పూజా కార్యక్రమంలో గుడి అర్చకులు శివ గురు స్వామి అయ్యప్ప స్వామి భక్తులకు విశిష్టత గురించి వివరించినారు వారికి పూజా విధానము మరియు ఏ విధముగా చేయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో సోమారి ప్రసాద్ శ్రావణి, గుండ నరసింహారావు, శిరీష, నూనె మోహన్ రావు, స్వరూప, బోనగిరి సోమయ్య, అరుణ, నరేష్, రాకేష్, నిమ్మల శేఖర్, సంధ్య ,కృష్ణ ,వాణి ,సరిత ,రవి, మార్క అరుణ్ స్వామి,సంజీవ్, తోట అశోక్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగుననీరు రాక తంటాలు పడ్తున్న సోమనపల్లి గ్రామస్తులు

**- విన్నపించుకున్న కూడా వినిపించుకోని ఆఫీసర్లు**

**- సిపిఐ ఎం ఎల్ జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**



జయశంకర్ భూపాలపల్లి,టేకుమట్ల (నిజం న్యూస్)నవంబర్ 5: భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామపంచాయతీ దళిత కాలనీకి పది రోజులుగా మంచినీళ్లు రాక బోరు నీళ్లు త్రాగడం ద్వారా జ్వరాలు, దగ్గు జలుబు వస్తున్నాయి అని సోమనపల్లి దళిత కాలనీ వాసులు గ్రామపంచాయతీకి సంబంధించినటువంటి పంచాయితీ కార్యదర్శి కానీ స్పెషల్ ఆఫీసర్లకి మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. దళిత కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న పట్టించుకోకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. వెంటనే పంచాయతీ అధికారుల పై చర్యలు తీసుకోని, సమస్యను పరిష్కరించాలని లేకపోతే ఆందోళన చేస్తామని గ్రామస్తుల తరుపున సిపిఐ ఎం ఎల్ జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ కోరారు. కార్యక్రమం లో మారపల్లి కొండయ్య, జీడి సమ్మయ్య, అంబాల సమ్మయ్య, జీడి సృజన, రామ్, యాకూబ్, జీడి రాజు, అందాల రమ లు పాల్గొన్నారు.

## శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్





జయశంకర్ భూపాలపల్లి,రేగొండ/కొత్తపల్లిగోరి (నిజం న్యూస్) నవంబర్ 5: భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారిని బుధవారం ఉదయం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతరకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. మెట్ల మార్గం ద్వారా ఎమ్మెల్యే వెళ్తూ, భక్తులతో మాట్లాడారు. పలువురు భక్తులు ఎమ్మెల్యే తో సెల్ఫీలు దిగారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఎమ్మెల్యే గుట్ట కింద ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే భక్తులనుద్దేశించి మీడియాతో మాట్లాడారు. శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం జాతరకు రూ.7 కోట్లు నిధులు కేటాయించిందని, ఆ నిధులతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.జగ్గయ్యపేటలో ఏనుగు రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఒద్దుల తిరుపతికి చెందిన ఏనుగు రథం వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి రథాన్ని జాతరకు ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి టెంకాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

## ""ఆరోగ్యకరమైన జీవితం-సుసంపన్నమైన జీవితం""

**- మానవ శరీర నిర్మాణం పరమాణువులతో, అణువు, అణువులతో,కణం. కణాలతో కణజాలం . కణజాలాలతో అవయవం మరియు అవయవాలతో కూడిన శరీర నిర్మాణ వ్యవస్థ.**

ఈ మానవ శరీరం దాదాపు 63 లక్షల కోట్ల కణాలతో నిర్మితమైనది. శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయాలి ఆరోగ్యంగా ఉండాలి అంటే శరీర కణ పోషణ చాలా అవసరం కణాలు ఆరోగ్యంగా ఉండాలి శరీర కణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన గాలి నీరు సంపూర్ణమైన ఆహారం తీసుకోవాలి అందాలి.కానీ నేడు అవి అందని ద్రాక్ష లాగా మారుతూ ఉ న్నది .దీనికి గల కారణాలు విశ్లేషించినట్లయితే గత 30 సంవత్సరాల నుండి వ్యవసాయంలో వస్తున్న పెను మార్పుల వలన పెరుగుతున్న జనాభా అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాలు అందించడంలో భాగంగా అధిక దిగుబడి మరియు లాభాల కొరకు అధిక మొత్తంలో యూరియా, క్రిమిసంహారకాలు, పురుగుల మందులు, కార్బైడ్ వినియోగం, హైబ్రిడ్ విత్తనాలు,ఆక్సిటోసిన్ ఇంజక్షన్ అధిక పాల ఉత్పత్తి కొరకు వాడకం పెరగడం ద్వారా పర్యావరణంలో కాలుష్యం పెరుగుతూవుంది. నేడు పీల్చే గాలి, త్రాగే నీరు, పంటలుపండే భూమి ,కలుషితం కావడం వలన శరీర కణ నిర్మాణ వ్యవస్థకు కలుషితమైన, గాలి ,నీరు, ఆహారం అందుతుంది .దీనివల్ల పౌష్టికాహార లోపం ఏర్పడుతూ రోగనిరోధక శక్తి తగ్గుతుంది. సరైన పోషక ఆహారం తీసుకోవడం వలన శరీరంలో అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి .అప్పుడు మాత్రమే మనిషి సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉంటాడు.నిజం చెప్పాలంటే "ఆరోగ్యమైన మానవ సమాజం దేశానికి వెలకట్టలేని సంపద. " నేడు అనారోగ్యకరమైన జీవనశైలి అసంతులిత ఆహారం జంక్ ఫుడ్ /ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వలన పోషకాల కొరత ఏర్పడుతుంది. హానికరమైన నూనెలు/ మసాలాలు మన శరీరంలోకి నెట్టి వేయబడుతున్నాయి .జీవనశైలిలో వచ్చిన ఈ విపరీతమైన మార్పుల వలన వయస్సుతో నిమిత్తం లేకుండా క్యాన్సర్ ,మధుమేహం, ఊబకాయం, గుండెపోటు ,అధిక రక్తపోటు, ఆస్తమా, ఎముకల వ్యాధులు ,ప్రధానంగా వస్తున్నాయి.వస్తున్న వ్యాధులకు పరిష్కార మార్గాలను అన్వేషించినట్లయితే "మందులతో చికిత్స ఒక కోణం అయితే చికిత్స కన్నా నివారణ ముఖ్యం రెండవ కోణం చికిత్స కన్నా నివారణ ముఖ్యం" సంపూర్ణమైన ఆరోగ్యానికి ప్రధానమైన పునాదులు 1. వ్యాయామం 2. పాజిటివ్ యాటిట్యూడ్ 3.తగినంత విశ్రాంతి 4. పౌష్టికమైన ఆహారం, సంపూర్ణమైన ఆహారంలో భాగంగా 40:25:25:10 నిష్పత్తిలో ఫ్రూట్స్%ల% వెజిటేబుల్స్ ,ఫైబర్ %ల%రిచ్ కార్బోహైడ్రేట్ ప్రోటీన్స్, ఫ్యాట్స్ అవసరం. మల్టీవిటమిన్స్, మినరల్స్ శరీరానికి ఆహారం అందించలేని సూక్ష్మ పోషకాలను అందించడంలో ఉ పయోగపడతాయి. విటమిన్స్ మినరల్స్ శరీర లోపాలను తీర్చడంలో కూడా ఉపయోగపడతాయి.ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిగా జీవించాలంటే ఆ వ్యక్తికి రోజుకు 13 రకాల విటమిన్స్ మరియు 11 రకాల మినరల్స్ అవసరం.కానీ మనం తీసుకునే ఆహారంలో రోజువారి ఆహార మెనూలో సాధ్యం కాకపోవచ్చు కావున మంచి సంపూర్ణమైన ఆరోగ్యవంతమైన వ్యక్తిగా నిలబడాలంటే ఆహారంలో అందని పోషకాలు మల్టీ విటమిన్స్ మినరల్స్ ఫుడ్ సప్లిమెంట్స్ రూపంలో తీసుకోవడానికి అవకాశం కలదు. అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్ జర్మనీ... లాంటి దేశాలలో ప్రజలకు ఫుడ్ సప్లిమెంట్స్, వాడకంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉంది. కావున జబ్బుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. గత 21 ఇయర్స్ నుండిమన భారతదేశంలో వెస్టీజ్ కంపెనీ ప్రజలకు ప్రపంచ ప్రమాణాలతో కూడిన ఆరోగ్య ఉ త్పత్తులు ఫుడ్ సప్లిమెంట్స్ ను అందిస్తున్నాయి .కావున మన ఆరోగ్యం నిలకడ ఉండటానికి సంపూర్ణ ఆరోగ్య నియమాలు, ఆహార నియమాలు,పాటిస్తూ ఫుడ్, హెల్త్ సప్లిమెంట్స్ మీద అవగాహన ఏర్పరచుకోవడం. సందర్భానుసారంగా డాక్టర్స్ సలహా మేరకు వాడటం ఎంతైనా అవసరం."మందులు ఆహారంగా పని చేయకూడదు. ఆహారమే మందులుగా పనిచేయాలి" అని నినాదంతో..



**మీ కామేపల్లి లక్ష్మయ్య, ఎం ఏ, ఎం ఎస్ సి, బి ఈ డి, డి ఈ డి సైన్స్ టీచర్ హెల్త్ అడ్వైసర్.**

## బీర్లకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

**- గొల్ల కురుమ సామాజిక వర్గం బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి**

**-నీళ్ల ఐలయ్య, ఇండ్ల ఐలయ్య,బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి**

**-బీసీల ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి**

**-యువజన కాంగ్రెస్ మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు**



మోటకొండూరు : నవంబర్ 05(నిజం చెపుతాం)బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అపర భగీరథుడు మంచి మనసున్న వ్యక్తి ఆలేరును అన్ని రంగాలలో అభివృద్ధి చేయగల దమ్మున్న నాయకుడు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని మోటకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో 40 లక్షల జనాభా ధామాష ప్రకారం ఉన్నటువంటి గొల్ల కురుమలకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలన్నారు. గత ప్రభుత్వాలు చూసుకుంటే తప్పకుండా గొల్ల కురుమ సామాజిక వర్గానికి మంత్రి పదవులు ఇచ్చారు అదే విధంగా మా నాయకుడు బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి అని అన్నారు నీతికి,నిజాయితీకి మారుపేరైనా కురుమలు అంతే నిబద్ధతతో పనిచేస్తారన్నారు. శాసనసభఎన్నికల్లో రాష్ట్రంలోనే ఆలేరు నియోజకవర్గం నుండి సుమారు 50 వేల అత్యధిక మెజారిటీతో గెలిచిన ఏకైక కురుమ ముద్దుబిడ్డ బీర్ల ఐలన్నకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పేదల పక్షపాతి బీర్ల అయిలన్న పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వెళ్లి మార్నింగ్ వాక్ తో వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికే అధికారులను పిలుచుకొని తక్షణమే సమస్యలను పరిష్కరించే నాయకుడు అన్నారు.ప్రజల సేవే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న బీసీ వర్గానికి చెందిన నాయకుడికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారా పార్టీ బీసీ వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని నిరూపించుకోవచ్చు" అని అన్నారు. ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని,బీర్ల అయిలన్న సమర్థ నాయకత్వం వల్ల విద్య, వైద్యం,రోడ్లు,నీటిపారుదల అన్ని రంగాలలో విశేషమైన మార్పులు చోటు చేసుకున్నాయని,అదేవిధంగా సుమారు 100కు పైగా చెరువులను సొంత నిధులతో నింపి కష్టాలను తీర్చిన నాయకుడు అపర భగీరథుడు నీళ్ల ఐలయ్యగా తన దైన శైలిలో ముద్ర వేసుకున్నారు,అదేవిధంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయడంలో రాష్ట్రంలోనే 2వ స్థానంలో ఆలేరును నిలిపిన వ్యక్తి అదేవిధంగా ఆలేరుకు 1000 కోట్ల పైచిలుకు నిధులను తెచ్చి అభివృద్ధి చేస్తున్న దమ్మున్న నాయకుడు ఆలేరు ప్రజల కష్టాన్ని తీర్చగల ఒకే ఒక నాయకుడు సేవకుడు మా బీర్ల ఐలన్న ఇలాంటి వ్యక్తికి పార్టీ అధిష్టానం ఆలోచన చేసి తమ నాయకుడికి మంత్రి బాధ్యతలు అప్పగించాలని మరియు కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని యువజన కాంగ్రెస్ తరపున మనవి చేస్తున్నాం అని తెలిపారు.

## కుమ్మరి వృత్తిదారుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశం డిమాండ్**

ఆత్మకూరు (ఎం) నవంబర్ 5 (నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో కుమ్మరి సంఘం మహాసభ ఘనంగా జరిగింది.ఈ సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు నడికూడి జయంతి రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాజిగిరి దయానంద్,రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదుకొండల వెంకటేశం నాయకత్వంలో జరిగింది.ఈ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఒరుగంటి గోపాల్,ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్,కోశాధికారి తాడూరు అంజనేయులు మార్గదర్శకత్వం వహించారు.జిల్లా సలహాదారుడు పోరండ్ల లింగయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం సజావుగా జరిగింది.జిల్లా స్థాయిలో గ్రామ,మండల కమిటీల ఏర్పాట్లు పూర్తిచేయడంతో పాటు జిల్లా కార్యవర్గ నియామక పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని 23 గ్రామాల నుంచి కుమ్మరి కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు.గ్రామ,మండల కమిటీలకు సన్మానాలు నిర్వహించి సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా కొత్త కమిటీలు ఏర్పాటు చేయగా,మండల అధ్యక్షునిగా కొత్తపల్లి గోవర్ధన్,ప్రధాన కార్యదర్శిగా నరుకుడు బిందెల అంజయ్య,కోశాధికారిగా ఎనగందుల నగేష్,గౌరవ అధ్యక్షులుగా మారుపాక మల్లేష్,గౌరవ సలహాదారులుగా నరుకుడుబిందెల సైదులు,వృత్తిదారుల విభాగం బాధ్యులుగా పోరండ్ల సత్తయ్య,మారుపాక అంజయ్య,యువత విభాగం అధ్యక్షుడిగా గర్దకోట నవీన్ కుమార్ లను 23 గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదుకొండల వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్న కుమ్మరి వృత్తిదారులకు ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహం పొందేలా చర్యలు తీసుకోవాలి.ప్రతి జిల్లాలో కనీసం రెండు ఎకరాల భూమిని కేటాయించి,మట్టి పాత్రల తయారీకి అవసరమైన ఆధునిక పరికరాలు,సాంకేతిక సహాయం,శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు.అలాగే 50 సంవత్సరాలు దాటిన కుమ్మరి వృత్తిదారులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలి.గ్రామ దేవతల వద్ద సేవలు అందిస్తున్న కుమ్మరులను పూజారులుగా గుర్తించి,వారికి ఎండోమెంట్ దేవాలయాల తరుపున తగిన పారితోషికం ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా అధ్యక్షులు ఒరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ కుమ్మరి కులాన్ని బీసీ-బీ విభాగం నుండి బీసీ-ఏ విభాగంలోకి మార్చాలని,అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 లక్షల కుమ్మరి జనాభాకు నామినేటెడ్ పోస్టులు,రాజకీయ హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభలో జిల్లా,మండల,గ్రామ స్థాయి నాయకులు మరియు కుమ్మరి సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడూరి వెంకటేశం,ఉపాధ్యక్షులు గంగాధర పరమేశ్వర్,దేవరుప్పల మల్లేష్,కార్యదర్శి ఎనగందుల నాగరాజు,సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి సైదులు,లీగల్ సెల్ ఇన్‌చార్జ్ తాడూరి బాల మల్లయ్య,జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షులు గంగాధరి శ్రావణ్ కుమార్,రాజకీయ విభాగం మారుపాక బిక్షపతి,తుర్కపల్లి అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య,ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్,ఆయుర్వేదిక్ వైద్యుడు ఆరూరి బాలనరసయ్య మరియు 23 గ్రామాల కుమ్మరి సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# ఆల్ ఇండియా దళిత్ పస్మాందా ముస్లిం ఓ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా షేక్ సయ్యద్ నియామకం



జడ్చర్ల నవంబర్ 5, (నిజం చెపుతాం) ఆల్ ఇండియా దళిత్ పస్మాందా ముస్లిం ఓ బి సి వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఫకీర్ జహాంగీర్ పాషా జడ్చెర్లలోని తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన షేక్ సయ్యద్‌ను సంఘం జాతీయ అధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించి, నియామక సర్టిఫికేట్‌ను అందజేశారు.ఫకీర్ జహాంగీర్ పాషా మాట్లాడుతూ ు "షేక్ సయ్యద్ గారు చాలా కాలంగా సామాజిక సేవలో నిమగ్నమై, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వం ద్వారా సంఘం లక్ష్యాలు మరింత బలంగా ముందుకు సాగుతాయి," అని అన్నారు.కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు షేక్ సయ్యద్ మాట్లాడుతూ ు "ఈ బాధ్యత నాకు గౌరవంగా ఉంది. నేను న్యాయం, నిజాయితీ, మరియు పేదల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తాను. వెనుకబడిన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి మరియు వారి స్వరాన్ని జాతీయ స్థాయిలో వినిపించడానికి కృషి చేస్తాను," అని అన్నారు.ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందినవారు. షేక్ సయ్యద్ గతంలో ఆంధ్రప్రదేశ్ సన్‌చర్ ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా సేవలందించారు.షేక్ సయ్యద్ తనపై నమ్మకం ఉంచిన ఫకీర్ జహాంగీర్ పాషాకి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ సత్య నారాయణ స్వామి వ్రత పూజలో పాల్గొన్న మాజీ చైర్పర్సన్



జడ్చర్ల నవంబర్ 5, (నిజం చెపుతాం), తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళా సంఘం అధ్యక్షురాలు, దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య వారి సతీమణి పారిజాత స్వగృహమున నిర్వహించిన నోములు %ం% శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతము లో పాల్గొనడం జరిగింది.

# బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా పాలమూర్ వెంకటేష్ గౌడ్



జడ్చర్ల నవంబర్5, (నిజం చెపుతాం)బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా మహబూబ్ నగర్ రూరల్ మండలం జమిస్తాపూర్ గ్రామానికి చెందిన పాలమూరు వెంకటేష్ గౌడ్ ను నియమించినట్లు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యువతను బీసీ వాదం వైపు, రాజకీయ చైతన్య కార్యక్రమాలతో బీసీ ల రాజ్యాధికారం కొరకు ముందు ఉండి పోరాడాలని, భవిష్యత్తు రాజకీయాలలో యువకుల పాత్ర గురించి కార్యక్రమాలు నిర్వహించి ముందుకు నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ మహబూబ్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ సి.దుర్గేష్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులతో భోజనం చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



జడ్చర్ల నవంబర్ 5 (నిజం చెపుతాం) ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం %-% ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిరంగారెడ్డి గూడ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్షనూతన ఇందిరమ్మ ఇండ్లను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిరాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను బుధవారం జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ "ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యంమని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు గౌరవప్రదమైన నివాసంలభిస్తోందనీతెలిపారు.భవిష్యత్తులో కూడా ప్రతి అర్హ కుటుంబం ఇల్లు కలిగే వరకు కృషి చేస్తాం" అన్నారు.తరువాత ఎమ్మెల్యే , కలెక్టర్ లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నేతలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న "సల్మాన్"

కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 5(నిజం న్యూస్) మతం అనేది మనిషిని విడదీయడం కోసం కాదు, ప్రేమతో కలిపి ఉంచడం కోసం అని చెప్పే సత్యాన్ని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి చెందిన ఐజేయు, జర్నలిస్ట్ యూనియన్ మండలాధ్యక్షుడు సల్మాన్ తన సేవా కార్యక్రమాల ద్వారా నిరూపిస్తున్నారు....మత సామరస్యం మరియు మనవత్వానికి నిలువెత్తు నిదర్శనం అయిన సల్మాన్ గత నాలుగేళ్లుగా ప్రతి కార్తీక పౌర్ణమి నాడు సల్మాన్ అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు... ఈ సందర్భంగా నేడు గాంధీనగర్ గ్రామంలో గురు స్వామి యాదగిరి గోవర్ధన్ కుటీరంలో ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమంలో ఆయన స్వయంగా భక్తులకు ఆహారం, నీరు, అవసరమైన వసతులు అందిస్తూ మత సామరస్యానికి అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తున్నారు...ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప గురుస్వామి యాదగిరి గోవర్ధన్ , సల్మాన్ ను ఆశీర్వదిస్తూ, మత సామరస్యానికి ఆయన చేస్తున్న సేవను ప్రశంసించారు. "ఇలాంటి యువకులు సమాజానికి ఆదర్శం" అని గురుస్వామి అభినందించారు.సల్మాన్ చేస్తున్న సేవాభావాన్ని అయ్యప్ప స్వాములు మెచ్చుకొని, ఆయనను మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనంగా కొని ఆడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు....ఈ కార్యక్రమంలో గురుస్వామి గోవర్ధన్ తో పాటు వాసం వీరస్వామి, వాసం సురేష్, అజ్మీరా రమేష్, గంగిశెట్టి రాకేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు....



# ఘనంగా రుద్రాభిషేక మహోత్సవాలు



కాకినాడ, నవంబర్ 5 (నిజం ప్రతినిధి): కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని కాకినాడ న్యూ పోర్ట్ రైల్వే స్టేషన్ ఎదురుగా వెంకటేశ్వర నగర్ లో వేంచేసియున్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సువర్ణ జల పాశుపత రుద్రాభిషేకములు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ముఖ్యఅతిథిగా హాజరై రుద్రాభిషేకం లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి వనమాడి కొండబాబును ఆలయ ధర్మకర్త వారసులు మల్లవరపు సూరజ్ సత్య కుమార్, వాకచర్ల మల్లేశ్వరరావులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ నాయకులకు ఆలయ ప్రథమ పూజారి సుబ్రహ్మణ్యశివాచార్య శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గాదె శివరామకృష్ణ, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, మండవల్లి నాగేశ్వరరావు, భారపు రమేష్, సుబ్రహ్మణ్యం కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి**



తొర్రూరు నవంబర్ 05 (నిజం చెప్పుతాం) ఈరోజు తొర్రూరు మండలం లోని అమ్మాపురం గ్రామంలో మొంథా తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టం వాటిల్లిన పంట పొలాల్లో పర్యటించి పరిశీలించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగాన్ని నిండా ముంచింది అని,ఆరుగాలం కష్టించి రాత్రనక పగలనక పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు రైతులను దారుణంగా దెబ్బ తీశాయని,మొంథా తుఫాన్ వల్ల రైతులు అన్ని విధాలా తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం ప్రకటించడం సరికాదని అవి రైతులకు ఏమూలకూ సరిపోవని, జరిగిన నష్టం చాలా పెద్దదని ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిజీబిజీగా ఉంది అని,ఇది చాలా దుర్మార్గం అని నమ్మి ఓట్లేసిన రైతులను నట్టేట ముంచిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి రైతాంగం సిద్ధం గా ఉన్నారని ఆయన తెలిపారు.మొంథా తుఫాను కారణంగా జరిగిన నష్టాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం మరియు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి మరియు బండి సంజయ్ గారల సహాయం తో ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జాతీయ విపత్తుగా భావించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొంటూ ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పడుతామని, ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా మాజీ కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్, కట్టోజు భాస్కరా చారి,దేవరకొండ విష్ణు,రాయపురం రాజ కుమార్, గడల శేఖర్,పప్పుశెట్టి సంతోష్,కొండ యాకన్న, గుగులోత్ భాస్కర్ నాయక్,ధరావత్ శ్రీనివాస్,సిహెచ్.విజయ్ కుమార్, గుండా సురేష్,గట్ల భరత్, నూకల నవీన్, శీలం శ్రీనాథ్,ఛలపతి రాజ్,సిరిపాటి విశాల్, కిన్నెర రాజ్ కుమార్, శివ గణేష్, చలువాది సత్యనారాయణ,తాటి జగదీష్,ధరావత్ తేజస్, సిహెచ్.శ్రీనివాస్, అశోక్ , సురేష్ నాయక్ ,గంధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన మిర్చి పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి ఏ సునీల్ కుమార్

**- పంటను రక్షించే తక్షణ చర్యలను రైతులకు తెలిపారు.**



జయశంకర్ భూపాలపల్లి, మల్హర్ రావు(నిజం న్యూస్) నవంబర్ 5: భూపాలపల్లి జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్, మల్హర్ రావు మండలము లోని ఎర్రగుంట మరియు తాడిచర్ల శివారులోని అధిక వర్షాల కారణంగా నీట మునిగిన మిరప తోటలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్శన సందర్భంగా ఆయన రైతులతో చర్చించి, పంటను రక్షించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. తక్షణ చర్యల్లో భాగంగా.. తోటల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే బయటకు వెళ్లేలా గుంటలు, కాలువలు త్రవ్వి డ్రైనేజీ సదుపాయాలు ఏర్పాటు చేయాలి. తోట చుట్టూ నీటి ప్రవాహం సులభంగా ఉండేలా కాల్వలు, నాళాలు శుభ్రం చేయాలిఈ క్రింద తెలిపిన నివారణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. 1. వేరు కుళ్ళు వ్యాధి నివారణ:అధిక తేమ కారణంగా వేరుల కుళ్ళు వ్యాధి వచ్చే అవకాశముందని దీని నివారణ కొరకు నీరు తగ్గిన వెంటనే ట్రైకోడెర్మా విరైడే లేదా ప్సూడోమోనాస్ ఫ్లోరసెన్స్ కలిగిన జైవ నాశనకారిని వేర్ల చుట్టూ పిచికారీ చేయాలి. 1 కిలో ట్రైకోడెర్మా ం 100 కిలోల పూడి ఆవు పేడ లేదా ఎరువులో కలిపి తోటలో చల్లడం ద్వారా వేరుల వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. జీవ సంబంధిత పద్ధతులతో పాటు అవసరమైతే రసాయనిక ఫంగిసైడ్‌లను కూడా వాడవచ్చని సూచించారు.రసాయనిక నియంత్రణ చర్యలలో భాగంగా, వేరుల కుళ్ళు నివారణకు:కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి లేదా మెటాలాక్సిల్ ం మాంకోజెబ్ 2.5 గ్రా/లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలి.మిరప మొక్కల పునరుద్ధరణ చర్యలు:నీరు తగ్గిన తర్వాత, మొక్కలు తిరిగి పుంజుకునేందుకు హ్యూమిక్ యాసిడ్ లేదా అమినో యాసిడ్ 3 మి.లీ/లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే మైక్రోన్యూట్రియెంట్స్ కలిపి పిచికారీ చేయడం ద్వారా మొక్కలు పునరుద్ధరించుకుని ఆకులు తిరిగి పచ్చగా మారుతాయని తెలిపారు.

# భూమి ఆక్రమించారు... న్యాయం చేయండి

**- వారసత్వంగా రావాల్సిన భూమి రాకుండా అడ్డుకున్న ఎస్సై**
**- తమకు చావే శరణ్యం**
**-పట్టణంలో దంపతుల ఆవేదన**



తొర్రూరు నవంబర్ 05(నిజం చెప్పుతాం)తమకు వారసత్వంగా సంక్రమించాల్సిన భూమిని రాకుండా అడ్డుకుంటున్నారని, ఈ విషయంలో ప్రశ్నిస్తే సోదరులు దాడులకు తెగబడుతున్నారని బాధితులు మంగళపల్లి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సతీమణి యాకాంత తో కలిసి ప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన తమ తండ్రి మంగళపల్లి వీరయ్య పేరిట 22 గుంటల భూమి ఉండగా, సదరు భూమిని సోదరులు యాకయ్య, రవికుమార్ లు తండ్రిని బెదిరించి తనకు చెందకుండాఅన్యాయంగా రాయించుకున్నారని తెలిపారు. తండ్రి వీరయ్య గతంలో మునిసిపాలిటీలో పని చేసేవాడని, అనారోగ్య కారణాల రీత్యా కుమారులకు అప్పగించేందుకు ముందుకు రాగా, తన సోదరులు ఉద్యోగాలు చేస్తున్న కారణంగా తనకు మున్సిపాలిటీ అవుట్సోర్సింగ్ ఉద్యోగం దక్కిందని తెలిపారు. ఈ క్రమంలో తండ్రి పోషణ నిమిత్తం నెలకు 2021 నుండి రూ.1000, 2024 నుంచి రూ.2 వేలు ఇస్తూ వచ్చానన్నారు. ఇటీవల తాను భూమి విషయంలో సోదరులను ప్రశ్నిస్తే తనపై, తన భార్యపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్ కు వెళ్లగా ఎస్సై ఉపేందర్ దాడి చేసిన విషయం పక్కన పెట్టి తన సోదరులను సమర్థించారని తెలిపారు. ఇద్దరు కుమారులకు మాత్రమే భూమి దక్కుతుందనితన తండ్రితో బలవంతంగా చెప్పి రాయించారని తెలిపారు. ఈ ఘటన జరిగిన కొద్ది రోజుల్లోనే తన తండ్రి మనస్థాపంతో గుండెపోటుతో చనిపోయాడన్నారు. కుమారుడైన తనను దశదినకర్మకు రాకుండా.. అంత్యక్రియలు నిర్వహించకుండా సోదరులు అడ్డుకున్నారన్నారు. జన్మతః తండ్రి నుంచి వారసత్వంగా సంతానానికి ఆస్తులు, భూములు సంక్రమించాలని, దానికి విరుద్ధంగా తనను మినహాయించి ఇరువురు సోదరులకు మాత్రమే భూమి దక్కేలా చూసిన ఎస్ఐ తీరు ఆక్షేపనీయమన్నారు. ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో చావే శరణ్యమని స్పష్టం చేశారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నవరం గిరి ప్రదర్శనలో భక్తుల కోలాహలం

**- భక్తుల సేవలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫౌండేషన్**

కాకినాడ, సెప్టెంబర్ 5 (నిజం ప్రతినిధి):కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించిన గిరి ప్రదర్శనలో భక్తుల సేవలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తన ఫౌండేషన్ ద్వారా సుమారు వందమంది వాలంటీర్లను నియమించి సేవలను అందించారు.ప్రతీ ఏటా లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ గిరి ప్రదక్షణలో ఈసారి సుమారు రెండు లక్షలమంది భక్తులు పాల్గొన్నారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా గిరి ప్రదక్షణ పూర్తిచేయడానికి వాలంటీర్లు మార్గమధ్యంలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.కొండపైకి వెళ్లే మార్గమంతా వాలంటీర్లు భక్తులకు మార్గదర్శకత్వం, సమాచారం అందిస్తూ, స్వామివారి సేవలో తమ సేవలను సమర్పించారు. భక్తుల నుంచి వాలంటీర్ల సేవలకు విశేష స్పందన లభించింది. భక్తులకు సౌకర్యం కల్పించడం అనేది ఫౌండేషన్ సామాజిక బాధ్యతలో భాగం అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని సానా సతీష్ బాబు ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు.



# పేదల ఆరోగ్య హక్కు కోసం ముమ్మరంగా కోటి సంతకాల సేకరణ

**- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమానికి పిలుపు౹ బిక్కవోలులో రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి**



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి నవంబర్ ఐదుతూర్పుగోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందనే ఆందోళనతో, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బిక్కవోలు గ్రామంలో “కోటి సంతకాల సేకరణ %-% రచ్చబండ కార్యక్రమం” ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి మాట్లాడుతూ..మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేపట్టాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పార్టీ శ్రేణులు ఊరూరా తిరిగి ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ సంతకాలు సేకరిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలోని పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 17 వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, వాటిలో ఐదు ఇప్పటికే ప్రారంభమయ్యాయని గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం పేరుతో ప్రజారోగ్య వ్యవస్థను ప్రైవేటు చేతుల్లోకి నెట్టివేస్తోందని, ఇది పేదల విద్యా%-%ఆరోగ్య రంగాలకు తీవ్రమైన ప్రమాదమని ఆయన పేర్కొన్నారు. ఈ కుటిల ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ ద్వారా గవర్నర్‌కు ఫిర్యాదు చేసి ప్రజా గళాన్ని వినిపించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జంగా వీర వెంకట సుబ్బారెడ్డి (ఏ.ఎం.సీ మాజీ చైర్మన్),సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్),పోతుల వరప్రసాద్ రెడ్డి (బుజ్జి)(బిక్కవోలు మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్),బొడ్డు ముత్యాలరావు (వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ),మండా రాజారెడ్డి (వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి),సత్తి హరి ప్రసాద్ రెడ్డి(గ్రామ శాఖ అధ్యక్షులు),జంగా మురళీ కృష్ణారెడ్డి తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమాను లు పాల్గొన్నారు

# టీడీపీ కార్యకర్త కుటుంబంకు ప్రమాద బీమా అందజేత

కర్లపాలెం (నిజం చెపుతాం) కర్లపాలెం పంచాయతీలోని టీడీపీ పార్టీ కార్యకర్త కనమర్లపూడి అజయ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, నామిని అయిన వారి అమ్మగారికి 5 లక్షలు రూపాయిల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మాట్లాడుతూ,పార్టీకి వెన్నంటి ఉండి నడిచిన వారిని కష్టకాలంలో ప్రభుత్వం ఆదుకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, కుమ్మరికుంట దాస్,బుల్లియ్య,పిట్ల వసంతరెడ్డి,కట్టా సుజాత,బొద్దుకురి విజయ తదితరులు పాల్గొన్నారు



# మోహన్ డిగ్రీమోహన్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పర్యావరణం పై అవగాహన

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, నవంబర్ 5 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ వాకలపూడి గ్రామం లో మోహన్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు ప్రతి ఇంటింటికి వెళ్లి మొక్కలు పర్యావరణ పై అవగాహన కల్పించారు. మరియు వాకలపూడి ప్రభుత్వ పాఠశాలలో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు వేల మొక్కలు నాటి పాఠశాల విద్యార్థులకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెంట్ వాడకంపై ప్రయోజనాలు హెల్మెట్ వాడడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నుండి తమ ప్రాణాలు రక్షించుకునే అంశంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోహన్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు తో పాటు కళాశాల ప్రిన్సిపల్ రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ పిఓ కెవి రమణ పాల్గొన్నారు.




# లావాదేవీలు జరగని బ్యాంక్ ఖాతాలోని సొమ్మును తిరిగి పొందండి


**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



కాకినాడ, నవంబర్ 5 (నిజం ప్రతినిధి): “మీ డబ్బు - మీ హక్కు” నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. బ్యాంకు అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 10 ఏళ్ళు అంతకు మించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో సొమ్మును బ్యాంకులు తిరిగి ఇచ్చేయడం జరుగుతుందన్నారు. “మీ డబ్బు - మీ హక్కు” నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లెయిమ్ చేయని లేదా మరిచిపోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించిందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు, ఇతర ఆర్థిక సాధనాలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, కొన్ని సందర్భాల్లో ఈ ఆస్తులు లబ్ధిదారులకు చేరకపోవడానికి ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు లేదా నామిని వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయన్నారు. “మీ డబ్బు - మీ హక్కు” ప్రచార కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లెమ్ చేయని నిధులను గుర్తించి సరైన పత్రాలు సమర్పించడం ద్వారా సులభంగా క్లెమ్ చేసుకోవడానికి ఆర్బీఐ అవకాశం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఆర్బీఐ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. ఈ విధంగా కాకినాడ జిల్లాలో 5,72,938 వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో రూ. 83.36 కోట్లు, 10048 వివిధ సంస్థల బ్యాంకు ఖాతాల్లో రూ. 12.60 కోట్లు, 5,535 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బ్యాంకు ఖాతాల్లో రూ. 5.26 కోట్లు ఇలా మొత్తం 5,88,521 బ్యాంకు ఖాతాల్లో రూ. 101.22 కోట్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వీటికి సంబంధించిన వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు సరైన ధ్రువపత్రాలతో ఈకేవైసీ పూర్తి చేసి, తమ సొమ్మును తిరిగి పొందవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.ా కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి సీహెచ్ఎస్వీ. ప్రసాద్ ఇతర బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చందేపల్లి లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

మోటకొండూరు: నవంబర్ 05(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని చందేపల్లి గ్రామంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి,బుధవారం ఉదయం నాలుగు గంటల నుండి మహిళలు ఇంటి ముందు తులసి గద్దెల వద్ద దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తమకు ఇష్టమైన కార్తీక పౌర్ణమి రోజున మహిళలు ఎంతో ఇష్టంగా శివయ్య ను భక్తిశ్రద్ధలతో పూజించారు. సాయంత్రం శివాలయంలో ఆలయ అర్చకులు ఆకుల కోటేశ్వర్ ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమానికి నూనె ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సుదగాని జయరాములు గౌడ్ - భారతమ్మ, సుదగాని మల్లేష్ గౌడ్ - మంజుల,గ్రామ పెద్దలు,భక్తులు,యువకులు,మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# క్యాడర్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేనల్లమిల్లి ముందడుగు

**- ప్రతి మండలంలో క్యాడర్‌తో ప్రత్యక్షంగా సమావేశమయ్యే కొత్త కార్యక్రమం ప్రారంభం**



బిక్కవోలు, నవంబర్ 5 (నిజం చెపుతాం న్యూస్): తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో క్యాడర్ కోసం ఎమ్మెల్యే నల్లమిల్లి అనే వినూత్న కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు,స్థానిక నాయకులు,అధికారులతో సమావేశమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. మొదట అధికారులను, కార్యకర్తలను సమన్వయం చేసి కార్యకర్తలు పేర్కొన్న సమస్యల పరిష్కారానికి సూచనలు చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి, అనంతరం క్యాడర్‌తో గంటన్నరకు పైగా చర్చించి వారి అభిప్రాయాలనుశ్రద్ధగావిన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, నాయకులు%-%కార్యకర్తల మధ్య సమన్వయం అత్యవసరమని సూచించారు. ప్రతి నెలా నాలుగు మండలాల కార్యకర్తలకు ఇలాగే సమయం కేటాయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు,గడచిన 16 నెలల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేసాం. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా కార్యకర్తలకుసమయంకేటాయించ లేకపోతున్నానన్న అభిప్రాయం వచ్చింది. అందుకే నెలలో పదిరోజులు ప్రతి మండలంలో కార్యకర్తలతో కూర్చుని వారి సమస్యలు వినేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించాం అని వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భారీ లోటు బడ్జెట్‌ను వదిలిపెట్టినా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం నాయకత్వంలో అభివృద్ధి%-%సంక్షేమాలను సమపాళ్లలో కొనసాగిస్తున్నామని చెప్పారు. కేంద్రం నుంచి కూడా విశేష సహకారం లభిస్తోందని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతో వైఎస్సార్‌సీపీ విమర్శలకు తావులేదన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో బీజేపీకి తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉండటంతో రాజమండ్రి, విజయవాడ, అనపర్తి మధ్య నిరంతరం పార్టీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఉదయం తొమ్మిది గంటల నుండి రాత్రి పదకొండు గంటల వరకు కార్యక్రమాలు సాగుతున్నాయి. కుటుంబానికి కూడా సమయం కేటాయించలేని పరిస్థితి. అయినా కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చి వారితో నేరుగా కలుస్తున్నాను అని నల్లమిల్లి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని, చిన్నచిన్న విభేదాలు పక్కన పెట్టాలని ఎమ్మెల్యే నల్లమిల్లి పిలుపునిచ్చారు

# సుర్దేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబా నికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందజేత

పాలేరు, సుర్దేపల్లి. నవంబర్ 05 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో రెబ్బ వెంకటేశ్వర్లు మరణించినందున వారి కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత ద్వారా ఈరోజు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ బండారుపల్లి వెంకటేశ్వరావు, రాయబారపు గురవయ్య, గరిడేపల్లి రామారావు, చట్టు రామారావు, వెంకటేశ్వర్లు, గంజి రామదాసు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,ముస్లిం యువకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారికి ప్రభుత్వం మూడు చక్రాల మోటారు వాహనాలు

**- సహాయ సంచాలకులు ఏ.వై. శ్రీనివాస్**



కాకినాడ, నవంబర్ 5 (నిజం ప్రతినిధి): ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి కాకినాడ జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన వారికి నియోజకవర్గానికి 10 చొప్పున మూడు చక్రాల మోటారు వాహనములను మంజూరుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు/జిల్లా మేనేజర్ ఎ.వై.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడు చక్రాల మోటారు వాహనాల కొరకు అర్హులైన అభ్యర్థులు నేటి నుంచి ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా నవంబర్ 25వ తేదీ లోపు దరఖాస్తులను చేసుకోవాలని ఆయన తెలిపారు. మూడు చక్రాల మోటారు వాహనాల కొరకు ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు,అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల పైబడి 45 సంవత్సరాల లోపల ఉండవలెను. సదరమ్ ధృవీకరణ పత్రం ప్రకారం కాళ్ళ లో(లోయర్ లింబ్స్)వైకల్యం 70% అంతకంటే ఎక్కువ వైకల్య శాతం. కుటుంబ వార్షిక ఆదాయం గరిష్టంగా రూ. 3,00,000/- కంటే ఎక్కువ కాకూడదు. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. అభ్యర్థి గతంలో ప్రభుత్వం, ప్రభుత్వ ఏజెన్సీ/ప్రైవేట్ ఏజెన్సీ లేదా ఇతర ఏదైనా రూపము నుండి మోటారైజ్డ్ వాహనం పొంది ఉండకూడదు. అభ్యర్థి పేరు మీద రెండు/మూడు/నాలుగు చక్రాల మోటారైజ్డ్ సొంత వాహనం ఉండకూడదు. సహాయ పరికరం లేకుండా నడవగల వ్యక్తులు అనర్హులు. వేతనం లేదా శాలరీ పొందుతూ వారు కనీసం ఒక సంవత్సరము అనుభవం కలిగి ఉన్నచో సంబంధిత ధృవీకరణ పత్రము జత పరచాలని ఆయన తెలిపారు. హెచ్చరిక%-%దళారులు నమ్మకుండా, మోసపోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. గతంలో చేసిన దరఖాస్తులు పరిగణంలోకి తీసుకోబడవు (చెల్లవు), ఇప్పుడు క్రొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల మరియు వయో వృద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు/జిల్లా మేనేజర్ ఎ.వై.శ్రీనివాసు తెలిపారు.

# పార్కుల కూలీల జీతాల బిల్లులను మంజూరు చేయండి...



**- పార్కుల కూలీలకు ఉపాధి భద్రత కల్పించి బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి**

కాకినాడ,నవంబర్ 5 (నిజం ప్రతినిధి): ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం పార్కు కూలీల గౌరవ అధ్యక్షుడైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ బుధవారం ఉదయం కుళాయి చెరువు పార్క్ లో ఉన్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ స్మార్ట్ సిటీ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుళాయి చెరువు పార్కు, గాంధీనగర్ పార్కులో పనిచేస్తున్న పార్కు కూలీలు శానిటేషన్, మొక్కలను ట్రిమ్మింగ్ చేసే కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్ కు రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని కార్మికులకు సకాలంలో జీతాలు మంజూరు కాక ఆర్థిక ఇబ్బందులతో శతమాతమవుతున్నారని అప్పుల ఉచ్చులో కోరుకునే పరిస్థితి శ్రీ లక్ష్మీ గణపతి ఏజెన్సీ కాంట్రాక్టర్ తీసుకొస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ మొదలైంది నాటినుండి నేటి వరకు కనీసం కొత్త పనిముట్లు కొనలేదని పగిలిపోయిన డబ్బాలతో, విరిగిపోయిన ట్రాలీ తోపుడుబండ్లతో పనులు చేస్తున్నారని పాత కాంట్రాక్టర్ వదిలి వెళ్ళిన పని సామాగ్రి తో మాత్రమే పని చేస్తున్నారని, కొత్త కాంట్రాక్టర్ కార్మికులకు కనీసం పనిముట్లు, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో విఫలం అయ్యారని ఆయన అన్నారు. కార్మికుల జీతాల విషయమై కాంట్రాక్టర్ సంప్రదించగా బిల్లులు మంజూరు కావడం లేదని కుంటి సాకులు చెబుతున్నారని, పార్కు కూలీల బిల్లులు పెండింగ్లో ఉంటే కాకినాడ స్మార్ట్ సిటీ తక్షణమే స్పందించి పార్కు కూలీల బిల్లును సెలక్షన్ చేసి బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, వారికి ఉపాధి భద్రత కల్పించాలని అన్నారు. పార్క్ కూలీల బిల్లులో ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించే విధంగా కాంట్రాక్టర్ కి ఆదేశాలు జారీ చేయాలని ఆయన అన్నారు. పార్కులను ప్రైవేటీకరణ చేసిన, ప్రైవేటు వ్యక్తులుగా అప్పగించిన సహించేది లేదని, ప్రజా ఉద్యమాలు చేపడుతామని, ప్రజలు ఆహ్లాదకరంగా ఉండే పబ్లిక్ పార్కులను ప్రభుత్వంలోనే కొనసాగించాలని, పార్కుల అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని, పార్కు కూలీలకు ఈఎస్ఐ వర్తించకపోతే దఫ ద ఫాల ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పల నర్సమ్మ, సత్య, రాజ్యలక్ష్మి, కనకం, ఎస్. కే.బేబీ,బి. దేవి సెక్యూరిటీ గార్డులు తదితరులు పాల్గొన్నారు.





# ఈతా పట్టాలెక్కింది

బాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్నాయి 'స్త్రీ' ఫ్రాంచైజీ చిత్రాలు. మాడాక్ ఫిల్మ్స్ తెరకెక్కించిన ఈ సినిమాతో ప్రేక్షక హృదయాలను గెలుచుకున్నారు శ్రద్ధా కపూర్. ఇప్పుడామె మరోసారి మాడాక్ ఫిల్మ్స్‌తో జతకట్టింది. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ తాజాగా ప్రారంభమైంది. 'ఛావా', 'లూకా చుప్పీ' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న లక్ష్మణ్ ఉటేకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రలో బహుళ ప్రాచుర్యం పొందిన తమాషా కళారూపం నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది.ఈ కళతో ప్రజలను రంజింపజేసిన మరాఠీ లెజెండ్ విఠాబాయి బయోపిక్ ఇది. విఠాబాయిని ప్రజలు 'ఈతా'గా పిలుచుకుంటారు. ఆ పేరే సినిమాకు పెట్టారు. మహారాష్ట్ర జానపద సంస్కృతిని వెండితెరపై ఆవిష్కరించే లక్ష్యంతో 'ఈతా' ముస్తాబవుతోంది. శ్రద్ధా ఈ చిత్రంలో టైటిల్ రోల్ పోషిస్తోంది. సంగీత ప్రాధాన్య చిత్రంగా రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శక ద్వయం అజయ్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. తమాషా కళారూపం ఆత్మకు జీవం పోయడానికి క్లాసిక్ మరాఠీ ట్యూన్లను పునఃసృష్టించేందుకు ఈ స్వరకర్తలిద్దరూ కృషి చేస్తున్నారు.

# దీక్షిత్ శెట్టి విషయంలో అల్లు అరవింద్ అలా చేశారా?!

రష్మిక మందన్న, దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్‌స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహస్తున్నారు. సరికొత్త ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీ, తెలుగు భాషల్లో, ఇదే నెల 14న తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సోమవారం జరిగిన ఇంటర్వ్యూలో హీరో దీక్షిత్ శెట్టి చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఆ ముచ్చట్లు ఆయన మాటల్లోనే.. 'దసరా' సినిమా సమయంలో ఇచ్చిన ఇంటర్వ్యూల్లో నన్ను చూసి దర్శకుడు రాహుల్.. ఈ చిత్రంలో రష్మికకు బాయ్‌ఫ్రెండ్ క్యారెక్టర్‌కు నేను బాగుంటానని నిర్ణయించుకున్నారు. ఆయన పంపిన స్క్రిప్ట్ చదివాక నన్ను ఈ రోల్ కోసం ఎందుకు అనుకుంటున్నారో అర్థమైంది. నేను తెలుగు, తమిళ, మలయాళంలో స్క్రిప్ట్స్ వింటుంటా. 'ది గర్ల్‌ఫ్రెండ్' లాంటి స్క్రిప్ట్స్ చాలా అరుదుగా వస్తుంటాయి. అందుకే ఈ సినిమా తప్పకుండా చేయాలనుకున్నా.



# రవితేజతో ఆటపాటల్లో బిజీ..

రవితేజ 'మాస్ జాతర' ఇప్పుడు థియేటర్లలో సందడి చేస్తోంది. ఆయన హీరోగా నటించిన 75వ సినిమా ఇది. ఈ చిత్రంపై మిశ్రమ స్పందన దక్కుతోంది. అయితే, మాస్ మహారాజా ప్రస్తుతం ఈ విమర్శలేవీ పట్టించుకోకుండా తన 76వ సినిమా కోసం రంగంలోకి దిగిపోయారు. దర్శకుడు కిషోర్ తిరుమల దీన్ని రూపొందిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. సోమవారం నుంచి టీమ్ ఒక పాట చిత్రీకరణ పనులను ప్రారంభించింది.నాయకానాయికలు రవితేజ, ఆషికా రంగనాథ్‌లపై షూట్ చేస్తున్న ఈ పాట కోసం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న ఈ పాట అదిరిపోయే డ్యాన్స్ నంబర్‌గా ఉండనుందని యూనిట్ పేర్కొంది. భావోద్వేగభరితమైన కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్నివర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు.ఇది హ్యూమర్, ఎమోషన్, రవితేజ మాస్ ఎలిమెంట్స్‌తో పూర్తి కుటుంబ కథాచిత్రంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో రవితేజ సరికొత్తగా స్టైలిష్ లుక్‌లో కనిపించనున్నారు.



# చెండే వాయిద్యాన్ని అవమానిస్తే పీటర్ ఊరుకోడు

రాజేశ్ ధ్రువ ప్రధాన పాత్రలో రూపొందుతున్న తాజాచిత్రం 'పీటర్'. సుకేశ్ శెట్టి రచనాదర్శకత్వంలో సస్పెన్స్, థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాను వృద్ధి స్టూడియోస్ పతాకంపై రవి హిరేమత్, రాకేశ్ హెగ్గడే నిర్మిస్తున్నారు. జాన్వి రాయల, రవిక్ష శెట్టి ఇందులో ముఖ్యపాత్రలు పోషించారు. అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే.. కేరళ సంప్రదాయం, కేరళ అందాల్ని అద్భుతంగా చూపించినట్టు కనిపిస్తోంది. 'జెస్సీ మళ్లీ వచ్చింది.. డెవిడ్‌ను ఇక్కడకు తీసుకురా.. చెండే వాయిద్యం అంటే మాకు దైవంతో సమానం.. ఎవరైనా అవమానిస్తే ఊరుకోను' అంటూ సాగిన డైలాగులు ఉత్కంఠను రేకెత్తించేలా ఉన్నాయి.



# అచ్చియ్యమ్మ వచ్చేసింది!

రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇందులో శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందుశర్మ, బోమన్ ఇరానీ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదవలైన ప్రచార చిత్రాలు, గ్లింప్స్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. తాజాగా మేకర్స్ కథానాయకి జాన్వీకపూర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఆమెను 'అచ్చియ్యమ్మ'గా పరిచయం చేస్తూ విడుదల చేసిన రెండు డిఫరెంట్ పోస్టర్లు ఆకట్టుకుంటున్నాయి. ఒక పోస్టర్‌లో సన్‌గ్లాసెస్‌తో స్టలిష్‌గా మైక్ ముందు ధైర్యంగా నిలబడి ఉంది.





# 'జటాధర' పార్ట్-2 కూడా ఉంటుంది!

తెలుగులో సినిమా చేయాలనేది ఎప్పటినుంచో నా కల. తెలుగు సినిమా, తెలుగు సంస్కృతి అంటే చాలా ఇష్టం. నేను హిందీలో సినిమాలో చేస్తున్నప్పటికీ తెలుగు సినిమాను స్ఫూర్తిగా తీసుకుంటాను. రామ్‌చరణ్ 'ఆరెంజ్' సినిమా చూశాను. అప్పట్నుంచి నాకు తెలుగు సినిమా పట్ల చాలా పాషన్ వచ్చింది. తెలుగు సినిమాలు చాలా అద్భుతంగా కమర్షియల్, మాస్, హ్యాపీ, ఫ్యామిలీ అన్ని ఎమోషన్స్‌తో వస్తుంటాయి. తెలుగు ఇండస్ట్రీ ఇండియన్ సినిమాకు చాలా గొప్ప చిత్రాలను అందించింది. ఐశ్వర్య రజనీకాంత్‌తో నేను ఒక సాంగ్‌కి వర్క్ చేశాను. సౌత్‌లో అది నా ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్. తర్వాత సుధీర్‌బాబు ద్వారా వెంకట్ అభిషేక్‌ను కలిశాను. అప్పుడు 'జటాధర' కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. అలా ఈ సినిమా జర్నీ మొదలైంది. '-జటాధర'లో ఫ్యామిలీ, ఎమోషన్స్, సూపర్ నేచురల్, మైథలాజికల్ అన్ని ఎలిమెంట్స్ అద్భుతంగా బ్లెండ్ అయ్యాయి. ఇది పాన్ ఇండియా కంటెంట్. అందుకే హిందీలో కూడా ఈ సినిమాని చేయాలనుకున్నాం. సినిమా విజువల్‌గా గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

# గుమ్మడి నర్సయ్యకు అవార్డులు పక్కా

ఓ వ్యక్తి జీవిత చరిత్రను తెరపైకి తీసుకు రావడం సాధారణ విషయం కాదు. పైగా ఓ రాజకీయ నాయకుడు.. అజాత శత్రువు.. నిజాయితీ పరుడు.. ప్రజల కోసం బతికే నాయకుడైన గుమ్మడి నర్సయ్యలాంటి వ్యక్తి చరిత్రను తెరపైకి తీసుకు వస్తుండటం సాహసమే అవుతుంది. ఆ సాహసాన్ని యువ దర్శకుడు పరమేశ్వర్ హివ్రాలే చేస్తుండగా, ఆయనకు ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ తరపున ఎన్ సురేశ్‌రెడ్డి అండగా నిలబడ్డారు. ఇక 'గుమ్మడి నర్సయ్య' పేరుతోనే వస్తున్న ఈ చిత్రంలో కరుణాడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్ టైటిల్ రోల్‌లో కనిపించనున్నారు. ఇటీవల 'గుమ్మడి నర్సయ్య' మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. గుమ్మడి నర్సయ్య పాత్రలో శివరాజ్‌కుమార్ ఎలా కనిపిస్తారు? ఏ మేరకు ఆకట్టుకుంటారు? అని అంతా అనుకున్నారు. కానీ, అందరి అంచనాల్ని తలకిందులయ్యేలా టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.



# కృష్ణలీలకు కథే హీరో

యంగ్ హీరో దేవన్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న సూపర్ నేచురల్ లవ్‌స్టోరీ 'కృష్ణలీల'. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్‌లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. జ్యోత్స్న జీ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు- అనిల్ కిరణ్‌కుమార్ జీ అందించారు. ఈ సినిమా నవంబర్ 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో, డైరెక్టర్ దేవన్ విలేకరులతో సినిమా విశేషాలను పంచుకున్నారు. "-నేను రెండు సినిమాల్లో మంచి పాత్రలు చేశాను.తర్వాత నిర్మాత జోత్స్న, రైటర్ అనిల్ ఈ కథ చెప్పారు. వారం తర్వాత ఈ జనరేషన్‌కు ఈ కథను ఎలా చెప్పొచ్చో కొన్ని మార్పులు చేసి ఒక కొత్త రకం స్క్రీన్‌ప్లేతో చెప్పాను. నాకు డైరెక్షన్లో అనుభవం లేదు.

